ANDHRA JYOTI, Vijayawada Regd. No. 378 ★★★ Telephone: 1343

	పేపరు ద్వారా రూ. న.పై	పోస్టు ద్వారా రూ. న.పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120626

ప్రకటనలు
పత్రికలలో చేయియ్యగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 5 : : సంచిక 69 | విజయవాడ, సెప్టెంబర్ 8, 1964 మంగళవారం | 6 పేజీలు : : 8 పైసలు

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ ఉల్లంఘన నిరోధానికి చర్యలు

పాకిస్తాన్‌తో త్వరలోనే చర్చలు జరగవచ్చునని లోకసభలో రక్షణోత్పత్తి మంత్రి శ్రీ థామస్ ప్రకటన

పాక్ దుశ్చర్యలవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొంటున్నట్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణి ఉల్లంఘనలను ఆపుచేయడానికి తీసుకొనదగు చర్యలపై పాకిస్తాన్‌తో సంభాషణలు జరిపే అవకాశాలు కలవని అయుధోత్పత్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ.ఎమ్. థామస్ నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ థామస్ కొన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చిన సందర్భంలో మాట్లాడుతు పాకిస్తాన్ మన సరిహద్దులను అతిక్రమించడం ఇండియాకు బాధాకరంగా వున్నదని చెప్పారు.

ఈ సంఘటనలను నిలిపివేయాలని మనం కోరుతున్నామని, ఈ విషయంలో భారత ప్రభుత్వమే చొరవ తీసుకుంటున్నదని, పాక్ ప్రభుత్వంతో ఏదో రకంగా సంభాషణలు జరిగే అవకాశాలు కలవని తానుభావిస్తున్నానని శ్రీ థామస్ తెలియజేశారు.

సరిహద్దుల అతిక్రమణ సంఘటనలను నిరోధించే నిమిత్తం "గౌరవనీయుల ఒప్పందాన్ని" చేసుకొనాలని ఇండియా చేసిన ప్రతిపాదనను చర్చించడానికి పాకిస్తాన్ అంగీకరించినట్టు వచ్చిన వార్తలను డాక్టర్ స్వేల్ ఖుంత్రి దృష్టికి తీసుకుని రాగా శ్రీ థామస్ పైనిధంగా చెప్పారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి ప్రధాని శాస్త్రి శోక్యం చేసుకుని యుద్ధ విరమణశ్రేణి అతిక్రమణ సంఘటనల వల్ల ఉత్పన్నమైన పరిస్థితిని భారత ప్రభుత్వం గట్టిగా ఎదుర్కొంటున్నదని, ముఖ్యంగా గత కొన్ని మాసాలుగా ప్రభుత్వం ఈ విషయంలో సమర్థమైన చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిర్మాణాత్మకమైన వైఖరికి, పాకిస్తాన్ యుద్ధ విరమణ అతిక్రమణలకు ప్రధాన మంత్రి ఏ విధంగా సమన్వయ పరచగలరని శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించారు.

యుద్ధ విరమణశ్రేణి అతిక్రమణలు, సంఘర్షణలు అంతం కావాలని అయూబ్‌ఖాన్ కూడా సూచించారని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య గల వివిధ సమస్యలపై చర్చలు జరపాలన్న విషయంలో అయూబ్‌ఖాన్ ఆసక్తి చూపుతున్నారని ప్రధాని చెప్పారు.

జమ్మూ, కాశ్మీర్ సరిహద్దులో యుద్ధవిరమణ ఒప్పందాన్ని పాకిస్తానీయులు ఉల్లంఘించిన సంఘటనలు ఇటీవలి మాసాలలో ఎక్కువైనవని శ్రీ థామస్ పేర్కొన్నారు.

గత జూన్ ఒకటవ తేదీనుంచి. ఆగస్టు 29 వ తేదీలోగా పాకిస్తానీయులు యుద్ధ విరమణ శ్రేణిని ఉల్లంఘించిన సంఘటనలు 426 సార్లు జరిగినవని, ఈ సంఘటనలో భారతీయులలో 22 మంది మరణించారని, మరి 32 మంది గాయపడినారని మంత్రి తెలియజేశారు. ఆ స్థితిలో ఏ మేరకు వున్నదో తెలియలేదన్నారు.

సరిహద్దు అతిక్రమణలను ప్రతిఘటించే నిమిత్తం భారత ప్రభుత్వం ముందుగానే కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నదని. ఈ సంఘటనలకు నిరసన తెలుపుతూ పాక్ ప్రభుత్వానికి అనేక లేఖలు పంపబడినవని. వీనిలో మరింత తీవ్రమైన సంఘటనలను భద్రతా సంఘం దృష్టికి తీసుకునివెళ్ళడం కూడా జరిగిందని శ్రీ థామస్ చెప్పారు.

దాడులను ప్రతిఘటించి ఆత్మరక్షణ చేసుకొనడానికి వీలుగా సరిహద్దు గ్రామాల ప్రజలకు అయుధాలను సరఫరా చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం, కాశ్మీర్ ప్రభుత్వంతో సంప్రతించగలదని ఆయన తెలిపారు.

ఇండియా విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌కు బర్మా విదేశాంగ మంత్రి ఉథీహాన్ ఈ నెల రెండవ తేదీన రంగూన్‌లో స్వాగత మిచ్చినప్పటి చిత్రం

లోకంతీరు

"ఎలాగోయ్! ఇంక వరద బాధితులకు చందాలు వసూలు చెయ్యడం?"

ఢాకాలో అల్లర్లు

ఢాకా, సెప్టెంబర్ 7— ఇక్కడకు ఉత్తరంగా 60 మైళ్ళ దూరంలోవున్న నరాయ్‌గంజి వద్ద కళాశాల క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు, పోలీసులకు మధ్య గంటసేపు జరిగిన సంఘర్షణలో ఏడుగురు విద్యార్థులు, కొంత మంది పోలీసులు, మరికొందరు ప్రజలు గాయపడ్డారని నిన్న ఇక్కడకు అందిన వార్త వల్ల తెలియవచ్చింది.

అంతకుముందు కొంతమంది కళాశాల విద్యార్థులపై అరెస్టు వారెంటులను ఉపసంహరించుకోవాలన్న విద్యార్థుల కోర్కెను సబ్-డివిజనల్ ఆఫీసర్ వ్యతిరేకించినందుకు నిరసనగా విద్యార్థులు నిరసన ప్రదర్శనలు జరిపినట్టు తెలుస్తున్నది.

"శంకర్ ప్రభుత్వం అవినీతికి నిలయం"

ఎస్. ఎస్. పి. నాయకుడు కుంజుపాదన

కేరళ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానంపై రెండురోజుల చర్చ ప్రారంభం

త్రివేంద్రం, సెప్టెంబర్ 7—

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. కె. కుంజు కేరళ అసెంబ్లీలో నేడు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ రెండురోజులు కొనసాగుతుంది.

ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంలో శ్రీ కుంజు మాట్లాడుతూ, ఈ తీర్మానంపై చర్చ జరగాలన్న ప్రతిపాదనను సభలో అధిక సంఖ్యాకులు బలపరచిన కారణంగా మంత్రివర్గం ఇప్పటికే పతనమైనదని భావించాలని అన్నారు.

ఈ తీర్మానంపై చర్చ జరపడమంటే "పచ్చి నగ్రాన్ని చావ మోదినట్టుగా" వుంటుందని ఆయన అభివర్ణించారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చ జరగడానికి అంగీకరించాలన్న ప్రతిపాదనకు అధిక సంఖ్యాకులు ఆమోదించిన తర్వాత కూడా మంత్రివర్గం అధికారంలో వుండడం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యయేగాక, సిగ్గుచేటయిన విషయమని, కాంగ్రెసు ప్రభుత్వం ఇంకా రాజీనామా చేయకపోవడమంటే కాంగ్రెసుపార్టీకి సమాధిని కట్టడమే కాగలదని శ్రీ కుంజు పేర్కొన్నారు.

స్పీకర్‌తోసహా మొత్తం 126 మంది సభ్యులుగల సభలో 70 మంది సభ్యులు తీర్మానంపై చర్చ జరగాలన్న ప్రతిపాదనను బలపరచారని, కొంత మంది సభ్యులను ప్రభుత్వ వర్గంవారు తమవైపు త్రిప్పుకొనడానికి ప్రయత్నించినప్పటికి, తీర్మానంపై వోటింగు జరిగినప్పుడు 70 మంది సభ్యులకాక మరి ఇద్దరు సభ్యులుకూడా అనుకూలంగా వోటు చేయగలరని ఆయన చెప్పారు.

శంకర్ ప్రభుత్వం అక్రమ పరిపాలన

శ్రీ శంకర్ ప్రభుత్వం అక్రమ పరిపాలనకు ఆలవాలమైనదని శ్రీ కుంజు ఆరోపించారు.

అవిశ్వాస తీర్మానం గ్గకునెండా వుండేనిమిత్తం కొంత మంది ప్రతిపక్ష సభ్యులను (కమ్యూనిస్టులు) ఇండియా రక్షణ చట్టం నిబంధనల క్రింద ప్రభుత్వం అరెస్టుచేసి జైళ్ళలో నిర్బంధించినదని ఆయన విమర్శించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను పురస్కరించుకుని అరెస్టు చేసిన సభ్యులను విడుదల చేయడం జరిగిందని చెప్పారు.

ఐ. జి. ని బదిలీచేయడం అక్రమచర్య

ముఖ్యమంత్రి శ్రీ శంకర్ తన మంత్రి వర్గ సహచరులతో సంప్రతించకుండానే ఇప్పటి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను బదిలీ చేసి ఆయన స్థానంలో బయటవ్యక్తిని నియమించడం అనుచితమని కుంజు నిర్ణయించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలు సర్వోన్నత న్యాయస్థానానికి విరుద్ధంగా వున్నవని ఆరోపించారు.

ప్రభుత్వంలోని దిగువస్థాయి ఉద్యోగులకు తగు భద్రత లేనిపక్షంలో రాష్ట్రానికి ప్రమాద కరమైన ఫలితాలు సంభవించగలవని ఆయన అన్నారు.

ఒక డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌ను రాష్ట్ర హోం శాఖవారు టెలిగ్రాను ద్వారా బదిలీ ఉత్తర్వులను జారీచేసిన సందర్భంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పైన తెలిపిన డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌కు టెలిగ్రామ్ పంపి ఆ చోటునుంచి వెళ్ళవద్దని, ఛార్జి అప్పగించవద్దని తిరిగి అదేశాలు పంపినట్టు తమకు సమాచారం చేరిందని కుంజు తెలియ జేశారు.

"ఇక్కడ పటిష్టమైన ప్రభుత్వం లేదు. ఇప్పుడున్న ప్రభుత్వం పతనమైంది" అని ఆయన నొక్కి చెప్పారు.

అవినీతికి ఆలవాలం

మంత్రివర్గం మోసపూనులు చేస్తున్నదని, అనేక అవినీతి చర్యలకు పాల్పడుతున్నదని బహిరంగంగా అరోపణల జాబి

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్‌నుంచి బియ్యం సప్లయి

సెప్టెంబర్ అక్టోబర్‌లలో దక్షిణాదికి 80 వేల టన్నులు ఎగుమతిచేయడానికి అంగీకారం

48 వేల టన్నులవరకు ఉప్పుడు బియ్యాన్ని సరఫరా చేయవచ్చునని మంత్రి శ్రీ బలరామరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 7—

దక్షిణ మండలంలోని మిగిలిన మూడు రాష్ట్రాలకు ఈ నెలలో, వచ్చే నెలలో 80,000 టన్నుల బియ్యం సప్లయి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినదని ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడు తెలియజేశారు.

ఈ ఏర్పాటు ప్రకారం 48,000 టన్నులందుకాణాలను తెరచివుంచాలని ఆదేశించామని, ఉప్పుడు బియ్యం సప్లయి చేయడానికి వీలు హైదరాబాద్, సికిందరాబాద్‌లలో కంట్రోల్ వుంటుందని మంత్రి శ్రీ బలరామరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ నిర్ణయంవల్ల రాష్ట్రంలో బియ్యం సప్లయి పరిస్థితి దెబ్బతినబోదని ఆయన అన్నారు.

నెల్లూరు కలెక్టర్ దాదాపు 80,000 టన్నుల మొలకొలుకులు బియ్యాన్ని సప్లయి చేయడానికి సంసిద్ధత ప్రకటించారని, అయితే, బియ్యం కొనుగోలు చేయడానికి ఒక కోటి రూపాయల సొమ్ము కావాలని ఆయన కోరినారని, ప్రస్తుతానికి కలెక్టర్‌కు పది లక్షల రూపాయలను ప్రభుత్వం అప్పగించిందని ఆయన తెలిపారు.

బుధవారం నాడు వినాయక చవితి నాడు కంట్రోల్ ధరలకు బియ్యం అమ్మే అన్నిదని మంత్రి తెలిపారు.

ధరలకు బియ్యం అమ్మడానికి దాదాపు 200 చిల్లర దుకాణాలను ప్రారంభించే ప్రతిపాదనను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు.

నెలకు వంద రూపాయలకంటె ఎక్కువ ఆదాయంగల కుటుంబాలకు గుర్తింపు కార్డులను నిర్ణయించడం సెప్టెంబర్ 13 వ తేదీ నాటికి పూర్తి కాగలదని, 20 తేదీ నాటికి కార్డులు జారీ చేస్తారని శ్రీ బలరామరెడ్డి తెలిపారు. ఈ కార్డులమీద బియ్యం, గోధుమ, పంచదార, అట్టా పొందవచ్చునని ఆయన అన్నారు.

చౌక ధాన్యం డిపోలద్వారా బియ్యం పంపకం సంతృప్తికరంగానే కొనసాగుతున్నదని మంత్రి తెలిపారు.

విద్యుచ్ఛక్తి, పబ్లిక్‌వర్క్సుశాఖ పనివారల కోరికలు

రాజీ సంప్రతింపుల వైఫల్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 7—విద్యుచ్ఛక్తి, పబ్లిక్‌వర్క్సు వర్క్సు, వాటర్ వర్క్సు, హైవేస్‌శాఖలపనివారల కోరికల విషయంలో జరుగుతున్న రాజీ సంప్రతింపులు విఫలమైనవి.

సెప్టెంబర్ 14 వ తేదీ నుంచి సమ్మె జరపడానికి మజ్దూర్ సంఘంవారు నోటీసు ఇచ్చారు.

ఈ శాఖల పనివారల కోరికలు ఇవి: బేసిక్ వేతనంతో కరవు భత్యాన్ని కలిపివేసే నిర్ణయాన్ని 1961 నవంబర్ ఒకటవ తేదీ నుంచి అమలుపరచాలి. (2) జీవన వ్యయ ప్రమాణాన్ని బట్టి కరవుభత్యం హెచ్చించాలి.

మజ్దూర్ సంఘం కార్యదర్శి శ్రీ గోవిందాచారి ఒక ప్రకటనచేస్తూ, ప్రభుత్వ నిర్ణయం కార్మిక వర్గాన్ని మోసపుచ్చేదిగా వున్నదని ఆరోపించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—పెట్రోల్-కెమికల్ పథకాలకు సాంకేతిక, ఆర్థిక సహకారం అందచేయడానికి గల అవకాశాలను గురించి పరిశీలించడానికి పదవ తేదీన అడుగుర సభ్యులుగల జపాన్ నిపుణుల బృందం ఒకటి ఇక్కడకు వస్తుంది.

(5 వ కాలం తరువాయి)

నని పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి మొన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదకులలో కమ్యూనిస్టులు వున్నట్టయితే స్వతంత్ర పార్టీ బలపరచబోదని ఆయన అన్నారు. అవిశ్వాస తీర్మానాలవల్ల ధరలు తగ్గగలవని కాని, మంత్రివర్గం వైదొలగగలదని కాని తాను భావించడం లేదని ఆయన చెప్పారు.

స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు, కేంద్ర నిర్వాహక సంఘాల సమావేశంలో పాల్గొనే నిమిత్తం రాజాజీ మొన్న న్యూఢిల్లీ బయల్దేరి వెళ్లారు.

శాస్త్రి మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం"

ప్రతిపాదనకు 17 మంది ప్రతిపక్ష సభ్యులకు లోకసభ అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7—

లాల్‌బహదూర్‌శాస్త్రి మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి లోకసభ నేడు 17 మంది ప్రతిపక్ష సభ్యులకు అనుమతిని యిచ్చింది.

ఈ తీర్మానాన్ని 50 మందికి పైగా బలపరుస్తున్నారు. మంత్రిమండలిపై ఈసభవారు తమ అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నారని తీర్మానంలో వున్నది.

తీర్మానం ప్రతిపాదకులలో శ్రీయుతులు ఎస్. సి. చటర్జీ (ఇండిపెండెంట్), హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు), ప్రకాశ్‌వీర్‌శాస్త్రి (ఇండిపెండెంట్), ఎ. కె. గోపాలన్(కమ్యూనిస్టు), హెచ్. వి. కామత్ (ఎస్. ఎస్. పి.), యు. ఎం. త్రివేది (జనసంఘం), త్రిదీప్‌కుమార్ చౌధురి(ఆర్. ఎస్. పి.) ప్రభృతులు వున్నారు.

తనకు పెక్కు అవిశ్వాస తీర్మానాలు అందాయని, వాటిలో ఒక దానిని శ్రీ హేమ్‌బరువా (ఎస్. ఎస్. పి.) ప్రతిపాదించారని స్పీకర్ సభలో ప్రకటించారు.

తాజాగా అందిన అవిశ్వాస తీర్మానంపై వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 17 మంది సభ్యులు సంతకాలు చేశారని ఆయన చెప్పారు. కొంతమంది సభ్యుల కోరికపై ఆయన ప్రతిపాదకుల పేర్లను చదివారు.

ఆ తర్వాత తీర్మానాన్ని సమర్థిస్తున్నవారు తమ స్థానాలలో లేచి నిలబడవలసిందని స్పీకర్ సూచించగా 50 మందికి పైగా లేచి నిలబడ్డారు.

ప్రతిపాదకుల తరఫున శ్రీ ఎస్. సి. చటర్జీ సభలో లాంఛనప్రాయంగా తీర్మానాన్ని ప్రతిపాదించి, దానిలోని అంశాలను చదివి విన్పించారు.

ఆహార సమస్యపై చర్చ జరగకముందే తమ తీర్మానంపై చర్చకు అనుమతించాలని ఆయన స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆహారపరిస్థితిపై తీర్మానానికి ప్రభుత్వం హెచ్చు ప్రాముఖ్యాన్ని ఇచ్చిన విషయాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, అవిశ్వాస తీర్మానంపై చర్చను దుర్భరం చేయడానికి పన్నిన పన్నాగమని అన్నారు.

దానిపై స్పీకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా తాను వ్యవహరించడానికి ఏ నిబంధన కింద అధికారం వున్నదని అడిగారు. స్పీకర్ అధికారులు విస్తృతమైనవని, ప్రధానితోను, ప్రభుత్వంతోను చర్చించి ఆయన తేదీని నిర్ణయించవచ్చునని శ్రీయుతులు చటర్జీ, హెచ్.వి. కామత్‌లు పేర్కొన్నారు.

ఆహార పరిస్థితిపై ప్రభుత్వ తీర్మానం అంత అత్యవసరమైనది కాదని, అందువల్ల అవిశ్వాస తీర్మానానికి ప్రథమస్థానాన్ని ఇవ్వాలని శ్రీ త్రిదీప్‌చౌధురి చెప్పారు.

అయితే ఆహార సమస్య చర్చ ముగిసిన వెంటనే అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగుతుంది ఆహార పరిస్థితిపై గురువారంనాడు ముగియవచ్చును.

అయూబ్‌ఖాన్‌తో శ్రీ జయప్రకాశ్ చర్చలు ప్రారంభం

కరాచీ, సెప్టెంబర్ 6 — ఇండో-పాకిస్తాన్ సంబంధాలను గురించి రావల్పిండిలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో భారతీయ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు సంభాషణలు ప్రారంభించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, మరి ముగ్గురు సభ్యులు నేటి మధ్యాహ్నం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌ను కలుసుకొన్నారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్‌తో కలసి వీరు విందారగించారు.

ఈప్రతినిధి వర్గంలో శ్రీ జె. జె. సింగ్, శ్రీ ఎస్. మల్లోకర్, శ్రీ బి. శివరావులు సభ్యులు. వీరందరూ ఇండో - పాకిస్తాన్ సామరస్య సాధన సంఘంలో సభ్యులు.

కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

స్వతంత్రపార్టీ బలపరచకపోవచ్చునట

మద్రాసు, సెప్టెంబర్ 7— లోకసభ వచ్చే సమావేశంలో కేంద్ర మంత్రివర్గంపై ప్రతిపాదించదలచిన అవిశ్వాస తీర్మానాన్ని స్వతంత్రపార్టీ సభ్యులు బలపరచకపోవచ్చు

(మిగతా 3 వ కాలంలో)

నాగభూమిలో యుద్ధవిరమణ:

ముఖ్యులైన విద్రోహ నాయకుల సమ్మతి

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7—

శనివారం అర్ధరాత్రినుంచి యుద్ధ విరమణ అమలు జరపడానికి ముఖ్యులైన నాగవిద్రోహుల నాయకులందరూ అంగీకరించారని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు లోకసభలో తెలియజేశారు.

చిక్కులను కల్పించాలనుకున్న చిన్న వర్గం ఏదైనా వున్నట్టయితే అది వేరే విషయమని. వారిని మనం ఎదుర్కొనాలని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వానికి నాగనాయకులకు మధ్య జరగనున్న చర్చలపై సభ్యులు అడిగిన పెక్కు ప్రశ్నలకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ చర్చల సమయంలో కొత్త చిక్కులేవీ ఏర్పడబోవని తాను ఆశిస్తున్నానని చెప్పారు.

చైనా కమ్యూన్ల నిర్వహణ పరిశీలనకు పాక్ నిర్ణయం

కరాచీ, సెప్టెంబర్ 7 — చైనాలోని కమ్యూన్లు పని చేసే తీరు పరిశీలించడానికి పాక్ ప్రభుత్వం నిశ్చయించింది. ఆర్థికాభివృద్ధి సాధనకు దేశంలోని అంగబలాన్ని మరింత సమర్థ వంతంగా వినియోగించుకునే దృష్ట్యా ఈ పరిశీలనకు సంకల్పించినట్టు పాక్ వార్తా సంస్థ వెల్లడించింది.

కేంద్రంలో నల్గురు పార్లమెంటరీ కార్యదర్శులు

ప్రధాని శాస్త్రిచే నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నేడు నల్గురు పార్లమెంటరీ కార్యదర్శులను నియమించారు.

వారిపేర్లు: శ్రీ అన్నా సాహెబ్, షిండే, శ్రీ ఎస్. అహమ్మద్ మెద్వి, శ్రీ డి. ఎరింగ్, శ్రీ లలితసేన్.

ఈ నలుగురు పార్లమెంటు కార్యదర్శులు పార్లమెంట్ భవనంలోని ప్రధాని కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఉత్సవానికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా హాజరైనారు.

ఈ రోజు నియమితులైన నలుగురు పార్లమెంటరీ కార్యదర్శులలోను శ్రీ షిండే, శ్రీ మెద్వి, శ్రీ ఎరింగ్‌లు లోగడ కూడా ఈ పదవులు నిర్వహించారు.

శ్రీ లలితసేన్ మొట్టమొదటసారిగా నియమించబడినారు.

శ్రీ లలితసేన్ ప్రధానికి, శ్రీ షిండే అహార, వ్యవసాయశాఖ మంత్రికి, శ్రీ ఎరింగ్ విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రికి, మెద్వి ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రికి కార్యదర్శులుగా పనిచేస్తారు.

1964 సెప్టెంబర్ 8 మంగళవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
భాద్రపద శుద్ధ విదియ
విదియ : ఉ॥ 7_47
హస్త : రా॥ 9_00
శేషవర్జ్యం : ఉ॥ 6_50 వరకు
తె॥ 5_18 నుంచి
1964 సెప్టెంబర్ 9 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
భాద్రపద శుద్ధ తదియ
తదియ : ఉ॥ 7_36
చిత్త : రా॥ 9_52
శేషవర్జ్యం : ఉ॥ 6_57 వరకు
వర్జ్యం: తె॥ 3_49 నుంచి 5_31 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

నాగభూమిలో శాంతి

పదేళ్ళుగా దౌర్జన్య చర్యలకు ఆలవాలమైన నాగభూమిలో ఎట్టకేలకు మొన్న ఆదివారంతో శాంతి ఏర్పడింది. నాగవిద్రోహ నాయకులు తాత్కాలికంగా పోరాటం విరమించడానికి అంగీకరించారు. ప్రస్తుతానికి కాల్పుల విరమణ ఒక నెల రోజుల పాటు అమలులో వుంటుంది. ఈ నెల 18 వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వానికి, విద్రోహ నాయకులకు మధ్య జరుగనున్న సంభాషణలు ఫలవంతమైతే ఆ తరువాత కూడా యుద్ధ విరమణ కొనసాగుతుంది.

ఈ పరిణామం ఎంతైనా శుభ సూచకమైంది; సంతోషించదగింది. ప్రభుత్వంతో సంభాషణలకు, ఈ లోగా కాల్పుల విరమణకు విద్రోహ నాయకులను ఒప్పించడం వరకు శాంతి సంఘం ప్రయత్నాలు ఫలించాయి.

విద్రోహులు ఏ ప్రాతిపదికపై సంభాషణలకు అంగీకరించారో తెలియదు. వారు కోరుతున్నది నాగభూమికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని. దీనికి ఇది వరలోవలెనే ఇకపై కూడా మనం అంగీకరించడం అసంభవం. ఇండియన్ యూనియన్‌లో 16 వ రాష్ట్రంగా నాగభూమికి ఒక ప్రతిపత్తి ఏర్పడింది; రాజ్యాంగ బద్ధంగా, బాధ్యతాయుతమైన ప్రభుత్వమేర్పడింది. దీనికి విరుద్ధంగా రాజీ కుదిరే అవకాశం లేదు. విద్రోహులు తమ ఆయుధాలను విసర్జించి భారత రాజ్యాంగానికి విధేయతను ప్రకటించే వరకు ఏ విధమైన రాజీ కుదరడం కష్టం.

నాగవిద్రోహులు సంభాషణలకు అంగీకరించిన తరువాత కూడా మొన్న మొన్నటి వరకు దౌర్జన్య చర్యలను సాగిస్తూనే వుండడం గమనార్హం. అస్సాం సరిహద్దులలోని చౌదింగ్‌పథర్ అనే గ్రామంపై గడచిన నెల ఆఖరులో దాడి చేశారు. అదే విధంగా మణిపూర్ సరిహద్దులలో మరొక చోట కూడా విద్రోహులకు, మన సైనికులకు ఘర్షణ జరిగింది. ముఖ్యంగా పేర్కొనదగింది మొకోక్‌చుంగ్, వోఖాల మధ్య దయాంగ్ అనే చోట రెండు వందల అడుగుల పొడవుగల ఒక వంతెనను విద్రోహులు కూల్చివేయడం.

తమ బలం తగ్గలేదని, ఎప్పుడు తలచుకున్నా దౌర్జన్య చర్యలను జయప్రదంగా సాగించగలమని నిరూపించడానికే విద్రోహ నాయకులే దుశ్చర్యలను చేయించి వుండవచ్చు. లేదా, వారే చెబుతున్నట్లు, తాము శాంతికి అంగీకరించిన విషయం తమ అనుచరులందరికి ఇంకా తెలిసి వుండకపోవచ్చు. ఏమైనా, తమ బలాధిక్య ప్రదర్శనతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ కోర్కెలను సాధించుకొనడానికే వారు సంభాషణలకు అంగీకరించి వుంటే, అవి ఫలించబోవు. వారిలో పూర్తిగా భావ పరివర్తన జరిగితేనే సంభాషణలు ప్రయోజనకరం కాగలవు.

నాగ ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు శాంతి ప్రియులు. ఇండియన్ యూనియన్‌లో సమాన ప్రతిపత్తిగల రాష్ట్రంగా తమ ప్రాంతం అభివృద్ధి చెందాలని వారు కోరుకుంటున్నారు. అయినప్పటికి పదేళ్లుగా వారు శాంతికి నోచుకోలేదు. దిన దిన గండంగా వారి పౌర జీవితం గడుస్తున్నది. ఇరుగు పొరుగుల నుంచి సేకరించిన ఆయుధ సహాయంతో కొందరు విద్రోహులు జరిపిన దుశ్చర్యల వల్ల నాగభూమి పరిస్థితి మొత్తం చీకాకుగా పరిణమించింది.

తిరిగి శాంతి ఏర్పడినందుకు నాగ ప్రజలు ఎంతగా సంతోషిస్తున్నారో మొన్న కోహిమా, మొకోక్‌చుంగ్, ట్యూయెన్‌సాంగ్ మొదలైనచోట్ల వ్యక్తమైన ఆనందోత్సాహాలు, వీధులలో చేసిన నాట్యాలు, చర్చిలలో జరిపిన ప్రార్థనలను బట్టి గ్రహించవచ్చు. సుస్థిరమైన సామరస్యానికి నాంది ప్రస్తావన జరిగిందని రాష్ట్రపతి మొన్న నొక సందేశంలో పేర్కొన్నారు. త్వరలో జరుగనున్న సంభాషణల ఫలితంగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం రూపొందగలదని ప్రధాని శాస్త్రి ఆశాభావం వెల్లడించారు ఈఆశాభావంలో మేము కూడా పాలుపంచుకుంటున్నాము.

లడఖ్‌లోని స్థావరాలను ఖాళీచేయడానికి చైనా సిద్ధంగా వున్నట్టు సింహళం నుంచి వెలువడిన వార్తలను చైనా ఖండించింది
("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిధుల పెంపుదల

లాంఛనాలు పూర్తి అయినట్టు టోక్యో సభకు శ్రీ వుడ్స్ నివేదిక

టోక్యో, సెప్టెంబర్ 7— 18 సంపన్న దేశాలనుంచి 75.30 కోటి డాలర్ల విరాళాలను సేకరించడంద్వారా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిధులను హెచ్చింపజేయడానికి లాంఛనాలు పూర్తి అయినవని ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ జార్జివుడ్స్ నేడిక్కడ పేర్కొన్నారు.

ప్రపంచ బ్యాంకి బోర్డు వార్షిక సమావేశానికి శ్రీ వుడ్స్ తన నివేదికను సమర్పిస్తూ ప్రపంచ మంతటా వివిధ అభివృద్ధి పథకాలకు తనకు లభ్యమైన 78 20 కోట్ల డాలర్లను అభివృద్ధి సంస్థ కేటాయించినదని చెప్పారు.

అభివృద్ధిసంస్థ యిచ్చిన 28.30 కోట్ల డాలర్ల ఋణాన్ని, అంతర్జాతీయ పెట్టుబడుల సంస్థ యిచ్చిన 210 లక్షల డాలర్ల ఋణాన్ని, ప్రపంచ బ్యాంకి యిచ్చిన 81.10 కోట్ల డాలర్ల ఋణాన్ని కలుపుకొని 1963_64 సంవత్సరానికి ఆర్థికాభివృద్ధి పథకాలకు దాదాపు నూరుకోట్ల డాలర్లకు పైగా బ్యాంకి వాగ్దానాలను చేసినదని ఆయన అన్నారు.

ఇంత మొత్తాన్ని కేటాయించడంలో ఇది రెండవసారి అని ఆయన చెప్పారు.

ఇండియా సోషలిస్టు మార్గాన్ని పిడివాదితే...

పురోగమించడం అసాధ్యమని ఢిల్లీ సదస్సులో ఇందిరాగాంధి హెచ్చరిక

ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చల ధోరణిలో పెడత్రోవ పట్టినట్టుగా కలదని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— దేశం నేడు అనేక తక్షణ సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో ఇటీవల జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో అన్య విషయాలపై చర్చించడం సముచితంగా లేదని, చర్చల ధోరణి తనకు విచారాన్ని కలిగించినదని కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ వక్కాణించారు.

నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడిన ఉత్తర భారత కాంగ్రెసు కార్యకర్తల సదస్సులో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి పై విధంగా చెప్పారు.

ఎ. ఐ. సి. సి. లో జరిగిన చర్చల ధోరణి గమనిస్తే, కాంగ్రెసులో తనకు స్థానం వుంటుందా అన్న సంశయం, ఆశ్చర్యం కలిగిందని ఆమె చెప్పారు.

సోషలిస్టు మార్గాన్ని అనుసరించినప్పుడే ఇండియా బలవత్తరమై, పురోభివృద్ధి చెందగలదని ఆమె ఉద్ఘాటించారు.

గోండా లోకసభ నియోజకవర్గం ఎన్నికపై ట్రిబ్యునల్ వెలిబుచ్చిన అభిప్రాయాలను ప్రస్తావించి, ఈ ఎన్నికల ప్రహసనం దేశానికి, కాంగ్రెసు పార్టీకి నిగ్గుకరంగా వున్నదని ఆమె అన్నారు.

పంచవర్ష ప్రణాళికల ద్వారా భారీ పరిశ్రమల స్థాపన కార్యక్రమాన్ని కొనసాగించడం అవసరమని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

కీర్తిశేషులైన నెహ్రూ స్మారక చిహ్నంగా విగ్రహాలను ప్రతిష్ఠించరాదని, ఇది శ్రీ నెహ్రూకు అభిమతం కాదని, ఆయన పేర నిధులను సేకరించి సాంఘిక సంక్షేమ సంస్థలను స్థాపించడం సముచితమని సూచించారు.

శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం

అధికోత్పత్తికి, సమాన పంపిణీకి రూపొందించిన విధానానికి మారుపేరే సోషలిజమని శ్రీ వి. కె. కృష్ణమీనన్ పేర్కొన్నారు, గుత్త పెట్టుబడుల నిరోధానికి సమర్థమైన చర్యలు తీసుకొనాలని కోరారు.

ఇండియా, పాకిస్తాన్‌లు సమష్టి రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకొనాలని కొంతమంది చేస్తున్న సూచన తనకు అర్థంకావడంలేదని, రెండు దేశాల విదేశాంగ విధానాలు ఒకేవిధంగా వుండని పక్షంలో సమష్టి రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేయడం ఎలా సాధ్యపడగలదని ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వ రంగం సంస్థలకు ఖర్చుచేస్తున్న సొమ్ములో నూటికి 40 వంతులమేరకు వృధా అవుతున్నదని, ప్రభుత్వోద్యోగుల, ప్రభుత్వ పర్యవేక్షణలోగల ఇతర సంస్థలకు చెందిన ఉద్యోగుల అవినీతి చర్యలే ఇందుకు కారణమని శ్రీ వీరేంద్ర వర్మ పేర్కొన్నారు.

శ్రీ మాలవీయ మాట్లాడుతూ బ్యాంకులను జాతీయంచేసి, వినిమయ వస్తువులపంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టనిపక్షంలో సోషలిజమనేది లేదనిచెప్పారు.

ప్రజల్లో సోషలిజాన్ని ప్రచారంచేయడానికి నుశిక్షితులైన కార్యకర్తలు అవసరమని శ్రీ దర్బారాసింగ్ నొక్కిచెప్పారు. స్వాతంత్ర్యానికి ముందురోజులలోవలె కాంగ్రెసు వాదులు ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొనాలని శ్రీ గోవింద సాహే విజ్ఞప్తి చేశారు.

కొలంబో సూచనల లక్ష్యాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7—చైనా-ఇండియా సరిహద్దు వివాదంపై చర్చలకు దారితీసే చర్యలు ఏవైనా తీసికొనే ముందు కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా అమోదించినట్టు చైనా ప్రకటించవలసి వుంటుందని మొన్న ఇక్కడ అధికారవర్గాలు తెలియజేశాయి.

లడఖ్‌లోని సైనిక మండలంలోగల ఏడు స్థావరాలను చైనా ఉపసంహరించుకొనడమే కాక కొలంబో ప్రతిపాదనలలో అదనపు అంశాలు ఇంకా వున్నవని యీ వర్గాలు సూచించాయి.

యుద్ధ విరమణను సుస్థిర పరచడానికి పోరూమిశ్వరం కొలంబో ప్రతిపాదనల లక్ష్యమని వారు తెలిపారు.

లడఖ్‌లోని తన ఏడు స్థావరాలను చైనా ఎత్తివేస్తే కొలంబో ప్రతిపాదనలో ఒక భాగాన్ని మాత్రమే పూర్తిచేసినట్టు కాగలదని వారు అన్నారు.

విజయవాడలో రాష్ట్ర సమాచార కేంద్రం : నేడే ప్రారంభోత్సవం

విజయవాడ, సెప్టెంబర్ 7— రాష్ట్ర సమాచార కేంద్రానికి రేపు మధ్యాహ్నం 3.30 గంటలకు ఇక్కడ గాంధీనగర్‌లోని ఎన్నెమ్మ భవనంలో ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఈ సందర్భంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో సభ జరుగుతుంది. కుమారి అన్నపూర్ణ నృత్యప్రదర్శన జరుగుతుంది.

"భారతీయులపట్ల బర్మా ప్రభుత్వం విచక్షణ చూపలేదు"

—లోకసభలో శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— బర్మాలో వున్న భారతీయులకు, ఇతర దేశాలకు చెందిన వారికి మధ్య అక్కడి ప్రభుత్వం ఎట్టి విచక్షణ చూపడంలేదని భారత విదేశాంగ శాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ స్వర్ణసింగ్ రంగూన్‌లో నాలుగు రోజులు గడపిన తర్వాత ఇక్కడకు తిరిగి వచ్చారు.

బర్మాలో వుంటున్న భారతీయులపై అక్కడి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై వచ్చిన ప్రశ్నలకు శ్రీ స్వర్ణసింగ్ సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

ఇతర దేశాలవారితో సమానంగా భారతీయులను బర్మా ప్రభుత్వం చూడడంలేదన్న నిర్ధారణకు రావడానికి అక్కడవున్న వాస్తవ పరిస్థితులద్వారా అవకాశం లేదని ఆయన వివరించారు.

భారతీయుల భద్రత, హోదాను కాపాడే విషయంలో బర్మా ప్రభుత్వంలోని ఉన్నతాధికారుల హామీలనుకూడా తాను తీసుకున్నానని శ్రీ స్వర్ణసింగ్ తెలిపారు.

ఢిల్లీ సందర్శనకు పాక్ అధ్యక్షునికి ఆహ్వానం

లాంఛనప్రాయంగా అందజేయలేదని శ్రీ స్వర్ణసింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— ఢిల్లీని సందర్శించవలసిందిగా పాక్ అధ్యక్షుని లాంఛనప్రాయంగా ఆహ్వానించ లేదని విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ రామేశ్వర తంతియా అడిగిన ప్రశ్నకు శ్రీ స్వర్ణసింగ్ సమాధాన మిస్తూ భారత ప్రధానితో తన సమావేశం ప్రయోజనదాయకం కాగలదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అంగీకరించారని తెలిపారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— నాలుగు వారాలపాటు జరగగల పార్లమెంటు వర్షాకాల సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది.

సమావేశం ఇక పదిమిషాలలో ప్రారంభమవుతుందనగానే ప్రధాని శాస్త్రి లోకసభలో ప్రవేశించినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు. శ్రీ శాస్త్రి కొంత మంది ప్రతిపక్ష నాయకులతో కరచాలనం చేసి తన స్థానంలో కూర్చున్నారు.

రాజ్యసభలో రేడియో, సమాచార శాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి హర్షధ్వానాల మధ్య రాజ్యసభ సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు.

జపాన్ ప్రధాని శ్రీ హయాటో ఇకేడా ప్రసంగిస్తూ ధనిక, పేద దేశాలమధ్య ఆర్థిక వ్యత్యాసాన్ని తొలగించాలన్నారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల కార్యకలాపాలు విస్తరించాలని, మరి పెక్కుదేశాలువాటిలో సభ్యత్వాన్ని పొందాలని ఆయన చెప్పారు.

ఇండోనేసియా సైనికదళం

ఏర్పాటు చేయడం అవసరమని ఆడిస్‌అబాబా సభలో మాలీ సూచన

అడిస్ అబాబా, సెప్టెంబర్ 7— కాంగోలో పోరాటాన్ని అంతమొందింపజేసి శాంతి భద్రతలను నెలకొల్పడానికి ఆఫ్రికా సైనిక దళాన్ని ఏర్పాటు చేయాలని మాలీ నిన్న ఆఫ్రికన్ సమైక్య సాధన సంస్థ విదేశాంగ శాఖామంత్రుల మండలి సమావేశంలో సూచించింది.

విదేశాంగ మంత్రుల మండలి నిన్న రహస్య సమావేశం జరిపి కాంగోలో సమస్య నట్టయితే వాటిని శాంతి నెలకొన్న ప్రాంతాలలో నుంచి బయటపడడానికి వీలయిన అజెండాను అమోదించింది.

కాంగో వ్యవహారాలలో విదేశీ జోక్యాన్ని, షోంబే ప్రభుత్వం శ్వేతజాతి సైనికులను వినియోగించడాన్ని పెక్కు ఆఫ్రికన్ దేశాల వారు వ్యతిరేకించారు.

కాంగో సమస్య పరిష్కారానికి ఘనా అధ్యక్షుడు క్వామే ఎన్‌క్రుమా ఒక త్రిసూత్ర ప్రణాళికను సమర్పించారు. ఆ సూత్రాలివి: 1. కాంగోలో యుద్ధ విరమణను ప్రకటించి అన్ని సైనిక దళాలను తాటస్థ్యం చేయాలి. 2. ఆఫ్రికన్ సమైక్య సాధన సంస్థ అధ్వర్యాన కాంగోలోని వివిధ రాజకీయ పక్షాలను అడిస్ అబాబాలో సమావేశపరచాలి.

3. ప్రజాస్వామ్యబద్ధమైన ప్రభుత్వం ఏర్పడేవరకు కాంగోలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి ఆఫ్రికన్ సమైక్యసాధన సంస్థ శాంతిదళాన్ని ఏర్పాటు చేయాలి.

కాంగో వ్యవహారాలలో విదేశీ జోక్యాన్ని గట్టిగా ప్రతిఘటించాలని ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా చెప్పారు.

కాంగోకు ఒక పరిశీలక బృందాన్ని పంపించాలని, గినీ, ఐవరీకోస్టు, లైబీరియా, కాంగో (బ్రజావిల్)సియోరాలియోన్, కీన్యాలు కోరినవని సమైక్య సాధన సంస్థ కార్యాలయం ప్రకటించింది.

కాంగో (లియోపాల్డ్‌విల్) ప్రధాని షోంబే మాట్లాడుతూ సైనిక చర్య ద్వారానే కాంగో సంక్షోభాన్ని పరిష్కరించవచ్చునని తాను భావిస్తున్నానని చెప్పారు.

ఆఫ్రికన్ దేశాల సైనిక దళాలను పంపించడం అనేది వాటి నిర్ణయానికి వదిలివేయడమే సరియైనదని ఆయన అన్నారు.

కాంగో సమస్యకు రాజకీయ పరిష్కారం ఒక్కటే మార్గమని అన్నారు.

ఇదిలా వుండగా ఆఫ్రికన్ సమైక్య సాధన సంస్థ కొత్త ప్రధాన కార్యదర్శి శ్రీ దియాలో డెల్లో అధ్యక్షతనలోనే సైనికదళాన్ని సంధించడానికి సంకల్పించారని కీన్యా ప్రతినిధి వర్గం ఒక ప్రకటనలో తెలియజేసింది.

వాణిజ్యాభివృద్ధికి రష్యా షరతులు

ఆమోదయోగ్యంగా లేవని పాక్ మంత్రి ప్రకటన

లాహోర్, సెప్టెంబర్ 7— వాణిజ్యం విషయంలో రష్యా షరతులు ఆకర్షణీయంగాను, ఆమోదయోగ్యంగాను లేవని పాకిస్తాన్ వాణిజ్యశాఖామంత్రి శ్రీ షహీదుజ్జమాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

పాక్ ప్రయోజనాలను వ్యతిరేకంగావుండే షరతులను తాము ఆమోదించబోమని ఆయన అన్నారు.

ఉత్తరాది రాష్ట్రాలలో వరదల తీవ్రత

ఢిల్లీ దగ్గరలో 100 గ్రామాలు జలమయం: రాజస్థాన్‌లో 30 వేల ఎకరాల మునక

ఉత్తరప్రదేశ్‌లో 206 గ్రామాలకు వరదదెబ్బ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— ఢిల్లీ నగరంలోని 14 కాలనీలలోను, పరిసరాలలో గల నూరు గ్రామాలలోను యమునానది వరదలు క్రమేణా తీవ్రతర మవుతున్నట్టు తెలియవచ్చింది.

ఢిల్లీ నగరంలోని ఉత్తర, పశ్చిమ భాగాలలోను, చుట్టుపట్లగల నూరు గ్రామాలలోను వరద నీటిమట్టం మూడునుంచి నాలుగు అడుగుల వరకు వున్నది.

నజఫ్‌గర్ బ్లాక్‌లోని ధన్సా కరకట్టకు పడిన గండిద్వారాను, ఢిల్లీకి ఉత్తర భాగంలో వున్న ఎనిమిదవ నంబర్ మళ్ళింపు కాల్వద్వారాను వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. పరితంగా రాష్ట్రంలో వరదల పరిస్థితి తీవ్రతరమైంది.

అయిదు వేలమంది సైనికులు రాత్రింబవళ్ళు పనిచేసి, ధన్సాకరకట్టకు 400 అడుగుల పొడవున పడిన గండిని 30 అడుగులకు తగ్గించారు. ధన్సా కరకట్టకు పడిన గండినుంచి నుమారు ఇప్పటికి అయిదు వేల క్యూసెక్కుల నీరు ప్రవహించింది. ఢిల్లీ ఉత్తరభాగంలో వున్న మళ్ళింపు కాల్వనుంచి రెండు వేల క్యూసెక్కుల నీరు ప్రవహించింది.

మళ్ళింపు కాల్వ వరదలవల్ల ఢిల్లీ-పంజాబ్ గ్రాండ్ ట్రంక్ రోడ్డుపై మూడు అడుగుల లోతున నీరు వున్నది. ఈ కారణంగా ఢిల్లీ-పంజాబ్‌ల మధ్య రాకపోకలు నిలిచిపోయినవి.

యమునా నదిలో ఉధృతంగా వరదలు రావడంవల్ల, వజీరాబాద్ వాటర్‌వర్క్స్‌లోని చెరువులలో నిల్వచేయబడిన నీరు కలుషితమైనదని కార్పొరేషన్ అధికారులు తెలియజేశారు.

త్రాగడానికి ముందు నుంచినీటిని వెచ్చజేయవలసిందిగా నగర వాసులకు సలహా ఇచ్చారు.

ఎనిమిదవ నంబర్ మళ్ళింపు కాల్వకు పడిన గండిని పూర్తిచేయడానికి పంజాబ్ ప్రభుత్వ ఇంతవరకు ఎట్టి చర్యలు తీసుకొనలేదని ఢిల్లీ కార్పొరేషన్ అధికారులు పేర్కొన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రితో డాక్టర్ కె. ఎల్. రావు చర్చలు

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఎంతో బాధ్యతతో, వరదల పరిస్థితిపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్, ఇరిగేషన్ మంత్రి శ్రీ జాక్ మంత్రితో నిన్న చర్చించినట్టు తెలియవచ్చింది.

ఎనిమిదవ నంబర్ మళ్ళింపు కాల్వకు పడిన గండిని త్వరితంగా పూర్తిచేయడానికి పంజాబ్ తగు చర్యలు తీసుకొనవలసిందిగా వంజాబ్ మంత్రులను కోరినట్లు తెలుస్తున్నది.

నజఫ్‌గర్, అలీపూర్ ప్రాంతాలకు చెందిన గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే కార్యక్రమం కొనసాగుతున్నది.

రాజస్థాన్‌లో వరదలు

జైపూర్, సెప్టెంబర్ 7 — అల్వార్ జిల్లాలో సాహిబీ నది వరదల వల్ల 30 వేల ఎకరాలు నీట మునిగిపోయినట్టు, వీనిలో 20 వేల ఎకరాల పంట దెబ్బతిన్నవని.

ఈ వరదల వల్ల 250 గ్రామాలు దెబ్బతిన్నవని, రెండు వేల ఇళ్ళు కూలిపోయినవని అధికారుల అంచనా దీనివల్ల మొత్తం 75 లక్షల రూపాయల నష్టం సంభవించినట్టు తెలియవచ్చింది.

వంద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించిన ఇక్కడకు తగిలచ్చిన రాజస్థాన్ రెవెన్యూశాఖ ఉపమంత్రి శ్రీ రామప్రసాద్ లాహోటీ పత్రికలవారితో మాట్లాడుతూ గాహీలీనది వరదలు ఉధృతంగా వున్నవని తెల్పారు.

వరదదెబ్బతిన్న ప్రాంతాలలో భూమిశిస్తు వసూళ్ళను నిలిపివేసినట్టూహాడా అయన తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్‌లో 206 గ్రామాలకు వరదదెబ్బ

బారాబంకీ, సెప్టెంబర్ 7— గోగ్రా నది, దాని ఉపనదులైన ఘఘారా, కిమి, సోనా, ఉప్పొంగిపారింది. గత బుధవారంనుంచి వరదలు తీవ్రతరమయినందువల్ల బారాబంకీ జిల్లాలోని 206 గ్రామాలు జలమయమైనవి.

ఈ వరదలవల్ల 415 ఇళ్ళు కూలిపోయాయి. 88,600 ఎకరాలు నీట మునిగినవి. వీనిలో 58 వేల ఎకరాలలో పంట బాగా దెబ్బతిన్నది.

16 చోట్ల వరద బాధితుల సహాయ కార్యక్రమాల కేంద్రాలను నెలకొల్పారు. 28 వరదలను సహాయ కార్యక్రమాలకు నియోగించారు. ఇప్పటివరకు 4,143 మందిని, 3,919 పశువులను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

కాంగోలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆఫ్రికన్ సైనికదళం

ఏర్పాటు చేయడం అవసరమని ఆడిస్‌అబాబా సభలో మాలీ సూచన

అడిస్ అబాబా, సెప్టెంబర్ 7— కాంగోలో పోరాటాన్ని అంతమొందింపజేసి శాంతి భద్రతలను నెలకొల్పడానికి ఆఫ్రికా సైనిక దళాన్ని ఏర్పాటు చేయాలని మాలీ నిన్న ఆఫ్రికన్ సమైక్య సాధన సంస్థ విదేశాంగ శాఖామంత్రుల మండలి సమావేశంలో సూచించింది.

విదేశాంగ మంత్రుల మండలి నిన్న రహస్య సమావేశం జరిపి కాంగోలో సమస్య నట్టయితే వాటిని శాంతి నెలకొన్న ప్రాంతాలలో నుంచి బయటపడడానికి వీలయిన అజెండాను నియమించి, కాంగోలో సైన్యాన్ని, రియగుబాటు దారులను అణచివేయడానికి ఉపయోగించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

ఘనా విదేశాంగ మంత్రి శ్రీ కోజో బోట్సియో షోంబే అభిప్రాయాన్ని ఖండిస్తూ, కాంగో సమస్యకు రాజకీయ పరిష్కారం ఒక్కటే మార్గమని అన్నారు.

ఇదిలా వుండగా ఆఫ్రికన్ సమైక్య సాధన సంస్థ కొత్త ప్రధాన కార్యదర్శి శ్రీ దియాలో డెల్లో అధ్యక్షతనలోనే సైనికదళాన్ని సంధించడానికి సంకల్పించారని కీన్యా ప్రతినిధి వర్గం ఒక ప్రకటనలో తెలియజేసింది.

మలేసియాలో ఇండొనీసియన్ గెరిల్లాల అణచివేత

న్యూజిలెండు సేనలు రూడా తొలిసారిగా పాల్గొన్నవట

సింగపూరు, సెప్టెంబర్ 7—నైఋతి మలయాలోని పాంటియన్ ప్రాంతంలో ఇండొనీసియన్ గెరిల్లాల అణచివేత కార్యక్రమంలో తొలిసారిగా నిన్న న్యూజిలెండు సేనలు పాల్గొన్నట్టు విశ్వసనీయ వర్గాలు ఇక్కడ తెలియజేశాయి.

స్థానిక ప్రజలు అందజేసిన సమాచారాన్ని పురస్కరించుకొని 24 గంటల లోపల న్యూజిలెండు సేనలు రెండుసార్లు గాలింపు జరిపాయని ఈ వర్గాలు ప్రకటించాయి.

దాదాపు వందమంది ఇండొనీసియన్ గెరిల్లాలు నౌకలద్వారా ఆగస్టు 17 వ తేదీన పాంటియన్ ప్రాంతంలోని కొన్న కేంద్రాలకు చేరుకున్నారట. వారిలో సగంమంది మరణించడమో, బందీలుగా పట్టుబడడమో జరిగినట్టు తెలుస్తున్నది.

కిందటి బుధవారంనాడు వర్గ కలహాలు చెలరేగి, పదకొండుమంది మరణించిన సింగపూరులో నిన్న పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

గూర్ఖా దళం లాటిన్ ప్రాంతంలో ఇండొనీసియన్ గెరిల్లాల అణచివేత కార్యక్రమంలో పాల్గొంటున్నది

లాటిన్ సమీపాన ఒక ఇండొనీసియన్ పట్టుబడినట్టు నిన్న మలేసియా రేడియో ప్రకటించింది.

ఇండొనీసియా ప్రతినిధి న్యూయార్క్ పయనం

జకర్తా, సెప్టెంబర్ 7 — తనపై ఇండొనీసియా దురాక్రమణ జరిపినట్టు మలేసియా చేసిన పిర్యాదును చర్చించే నిమిత్తం బుధవారంనాడు జరగనున్న భద్రతాసంఘం సమావేశంలో పాల్గొనే ఏమిత్రం ఇండొనీసియా ఉప విదేశాంగమంత్రి శ్రీ ఎస్ ఆంధొనెగోరో నిన్నఉదయం ఇక్కడనుంచి బయలుదేరి న్యూయార్క్ వెళ్ళారు.

సామ్రాజ్యవాదులు, నయావలసవాదులు ఇండొనీసియాలో జోక్యం చేసికొని, నానాటికి తీవ్రతరం చేస్తున్న విచ్ఛిన్నకర చర్యలను భద్రతా సంఘం దృష్టికి తీసికొని రాగలదని తాను భావిస్తున్నానని చెప్పారు.

సైగాన్‌లో శాంతి రక్షణకు ముందు జాగ్రత్తలు

తిరిగి విప్లవం చెలరేగే ప్రమాదం కలదన్న వదంతుల దృష్ట్యా

సైగాన్, సెప్టెంబర్ 7— కొత్త సైనిక విప్లవం జరగగలదన్న వదంతులు ప్రబలిన దృష్ట్యా మొన్నరాత్రి ఇక్కడి శాంతి భద్రతలను కాపాడడానికి అతి ముఖ్యమయిన చర్యలను తీసికొన్నారు.

రాజధానులనుంచి వచ్చే రోడ్లు అన్నింటిపైన సేనలు సర్వసిద్ధంగా వున్నవి. రాజధానిలోని ముఖ్యమైన కేంద్రాల వద్ద సైనిక శకటాలను, సేనలను ఏర్పాటు చేశారు.

అయితే, నిన్న నగరం ప్రశాంతంగానే వున్నది.

ఇద్దరు బౌద్ధుల అంత్యక్రియలు

వియత్నాం రాజధానిలో కిందటి వారంలో జరిగిన అల్లర్లలో తగిలిన గాయాలవల్ల మరణించిన ఇద్దరు బౌద్ధుల అంత్యక్రియలు నిన్న జరిగాయి. వేలాది బౌద్ధులు ఈ అంత్యక్రియలకు హాజరైనారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఎలిజబెత్ రాణి శుభాకాంక్ష సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 78 వ జన్మదినోత్సవం సందర్భంలో బ్రిటన్ రాణి ఎలిజెబెత్ మొన్న ఈ క్రింది సందేశం పంపారు :

"మీ జన్మదినోత్సవం సందర్భంలో మీకు నేను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను."

డాక్టర్ రాధాకృష్ణన్‌కు నిన్న ఉదయం రష్యా రాయబారి లెనెడోవ్ కిలుసుకొని ప్రెసిడెంట్ మిగోయిన్, ప్రధాని కృశ్చెవ్‌ల శుభాకాంక్షలను అందజేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఎలిజబెత్ రాణి శుభాకాంక్ష సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ 78 వ జన్మదినోత్సవం సందర్భంలో బ్రిటన్ రాణి ఎలిజెబెత్ మొన్న ఈ క్రింది సందేశం పంపారు :

"మీ జన్మదినోత్సవం సందర్భంలో మీకు నేను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను."

డాక్టర్ రాధాకృష్ణన్‌కు నిన్న ఉదయం రష్యా రాయబారి లెనెడోవ్ కిలుసుకొని ప్రెసిడెంట్ మిగోయిన్, ప్రధాని కృశ్చెవ్‌

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

బాలికల విద్య:

అవకాశాలకు అనుగుణంగా వుండాలి

నేటికి అభివృద్ధి చెందుతున్న ఈ నాగరిక జీవితంలో ఇప్పుడిప్పుడే స్త్రీ విభవగుర్తిస్తున్నారు. నుశిక్షిత స్త్రీ కేవలం తన గృహానికే కాకుండా బయట సమాజానికికూడ అవసరమని నేడు గ్రహించగలిగారు. కాని ఒక విషయం: "స్త్రీకి విద్య అవసరమా?, అనవసరమా?" అనే రోజులుపోయి "స్త్రీకి విద్య ఎంతవరకు అవసరం?" అనే స్థితికి వచ్చినామంటె మనం నాటికంటె నేడు ఎంత ఉన్నతిలో ఉన్నామో గ్రహించడం చాల సులభం.

స్త్రీ తన విద్యా విషయంలో తనమీదకంటె న పెద్దలమీద (తల్లి తండ్రుల) ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అందుచేత విద్యా విషయంలోకూడ ఆమె తల్లితండ్రులను బట్టి, వారి ఆర్థిక విషయాలను ఆలోచించి చూస్తే మూడు రకాలుగా విభజించవచ్చు. ఈ విభజన కేవలం పాఠకుల వీక్షణీకరణ నిమిత్తం మాత్రమే. కనుక స్త్రీ తన అవకాశాలకు అనుగుణంగా విద్యా విధానాన్ని మలచుకోవడం మంచిది. అందుచేత ప్రతి స్త్రీకూడ ఇంతవరకూ తప్పక చదివి ఉండాలి అని అనడం ఎంత అవివేకమో స్త్రీ చదువుకొనడం అనవసరం అనుకోవడం కూడ అంతే మూర్ఖత్వం.

పలివెల రాధాకుమారి

మొదటి తరగతికి చెందిన స్త్రీ సామాన్య కుటుంబముకు చెందినది. సాధారణంగా ఈమె తండ్రి ఏ గుమస్తాయో, బడివంతులో అయి ఉండవచ్చు. ఆయన కుటుంబం ఇద్దరు కుమార్తెలు. ముగ్గురు అబ్బాయిలు, వృద్ధులైన తల్లితండ్రులు ఇంకా ఉంటే విధవ అప్పచెల్లెండ్రు - ఇంతమందిని కేవలం ఆ మనిషి ఒక్కడే పోషించాలి. పెళ్ళికెదిగిన అడపిల్ల పెళ్లి విషయం ఆలోచించాలి, చదువులకు కొంత వ్యయం చేయాలి. అటువంటి స్థితిలో ఆ ఇంటి ఆడపిల్లకు అతను చెప్పించగలిగేది యెంత? ఆమె నేర్చుకునే దెంత?

సమాజంలో పరీక్షగా పరిశీలిస్తే ఇటువంటివారే యెక్కువగా మనకు కన్పిస్తారు. పైగా ఆ అమ్మాయికి ఒకవేళ వివాహమైనా ఆ తండ్రి కూడ తనకు తగిన అదే స్థాయిలో వరుణ్ణింకంటె మించినిలోడిని కట్నాలుబోసి తీసుకురాలేడు. కనుక యిటువంటివాడు క్షీణంగా యింటిపట్టున ఉంటూ సంసారమంతా సరిదిద్దలేక బాధపడుతుంటే తల్లికి వంటింట్లో సహాయం చేస్తూ, తండ్రికి అవసరమైన వస్తువుల నందిస్తూ, తమ్ములను ఆడిస్తూ అంతగా తీరిక, కోరిక ఉంటే ప్రైవేటుగా చదువుకోవడానికి వీలుగా ఆమె తర్వాత పూరం వరకూ చదువుకొని ఉంటే చాలునని నా అభిప్రాయం. ఆమె వివాహానంతరం కూడా సునాయాసంగా సంసారాన్ని స్వర్గం చేసుకోగలదు.

ఇక రెండవ తరగతి స్త్రీ మధ్య తరగతికి చెందిన ఏ వర్తకుని, లేక కొద్ది అధికారమున్న ఏ ఆఫీసరుగారి కుటుంబానికి చెందినదిగా వుంటుంది. ఈమెకు మొదట చెప్పిన అమ్మాయికంటె ఎక్కువ అవకాశాలుంటాయి. ఈమెకు ఆర్థిక దృష్ట్యా ఏ చీకూచింతా ఉండవు. పైగా తన చదువుకు ఎక్కువ సమయాన్ని వినియోగించ గలుగుతుంది. ఉదాహరణకు ఆమె నిర్వర్తించ వలసిన కార్యక్రమాలు తల్లికి సహాయంగా ఉండడము వంటివి, ఒక మనిషిని నియమించి జరిపించుకో గలిగిన స్థోమత ఆ అమ్మాయి తండ్రికుంటుంది. ఈమెకు ఏ. ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్ వరకూ చదివించితే తండ్రి సులువుగా వివాహం జరిపించి ఒక అయ్య చేతిలో పెట్టగలుగుతాడు. ఆమె కూడా కేవలం అశిక్షితగా కాకుండా శిక్షితగానే పరిగణింపబడుతూ మొదటి తరగతి స్త్రీవలె కేవలం గృహానికే కాకుండా సమాజానికికూడ ఉపయోగపడ గలుగుతుంది.

ఇక మూడవతరగతి స్త్రీ గురించి ఆలోచిద్దాము. ఈమె ఆర్థికరీత్యా చాలా ఉన్నత స్థాయిలో ఉంటుంది. ఈమెకు మొదటి ఇరువురి కంటె ఎక్కువ అవకాశాలుంటాయి. వాటిని పొందగలిగిన స్థితిలో ఉంటుంది. నేడు సామాన్యులు పొందలేక పోతున్న మెడిసన్. ఇంజనీరింగ్‌వంటి విద్యా విషయాలను కూడ పొంది మొదటి తరగతి యువతివలె గృహాన్ని రెండవ రకపు స్త్రీలకువలె సమాజాన్నే కాకుండా దేశానికి కూడ సేవచేయ కల్గుతుంది.

పాఠకులకు సులభంగా అర్థమగుటకు అలా విభజించారే కాని ఏ తరగతి వారు ఆ పరిధిలోనే కాకుండా బాహ్యంగా కూడ ప్రకాశించినదే స్త్రీ విద్య ఉన్నతిలోనికి రాగలుగుతుంది. ప్రభుత్వం కూడ ఈ విషయం గ్రహించి మనకు చాల చక్కని అవకాశాలన్ను యిచ్చి మన భారం వహించే వారిబడువును తగ్గించారు. ఇకముందుకూడ అనుకూలంగా ఉండేందుకు చాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుచేత దేశంలో ప్రతి స్త్రీ కూడ తనకు అవకాశం ఉన్నంతవరకూ ప్రయత్న రహితంగా ఉండకుండా ముందుకు వచ్చి దేశ పురోగమ రథచక్రాలకు ఊతనియ్యాలని ఆశిస్తూ ముగిస్తున్నాను.

వివేకం, వినయం

స్త్రీకికూడా పురుషునితో సమానంగా విద్య అవసరం. ముఖ్యంగా ఈ ఆధునిక యుగంలో చదువురాని స్త్రీ పురుషులు వింత మృగాలతో సమానమే. విద్య అనంతమైనది. ఎంత చదివినా చదువవలసిందే. ఇంకా మిగులుతుంది. కనుక చదువు ఫలానా దిగ్రీవరకు చదువుకొంటే అంతా తెలిసినట్టే అని ఎవరూ చెప్పరు. విద్యావంతుల ముఖ్య ఆభరణం వినయం. వినయం, వివేకంలేని చదువు వ్యర్థం. సహృదయ మున్న వారికి ఈ విద్య కొత్త వెలుగు బాటలనుచూపి వారిని సమాజానికి కల్యాణం చేకూర్చుతుంది.

స్త్రీకి విద్యతోపాటు వివేకమెంతో అవసరం. స్త్రీ విద్య ఇంటి ఆర్థిక స్థితి ననుసరించి సాగుతుంది. మన భారతదేశంలో ఎక్కువగా తలిదండ్రులు కుమార్తెకంటే కుమారులకే చదువు చెప్పిస్తూంటారు.

అలాకాక తలిదండ్రులు వారి ఆర్థిక స్తోమతనుబట్టి ముందుగానే అంచనా వేసుకొని ఆడ, మగ భేదం లేకుండా అందరికి సమానంగానే చదువు చెప్పించాలి. ఆర్థిక స్తోమత వున్నచో ఆడపిల్లకుకూడా ఉన్నత విద్య పొందే అవకాశం కలిగించాలి.

—హేమ

తారతమ్యం పనికిరాదు

చదువులు కొనసాగడమనేది కేవలం వ్యక్తి తెలివి తేటలపైననే ఆధారపడి వుండదు. తెలివితేటలకు తోడు డబ్బుకూడా అవసరం. ఇవి రెండూ ఉంటేనే కాక మన విద్య నిరర్థకంతరంగా కొనసాగదు.

మన దేశంలో చాలామంది నిరక్షరాస్యులే. నిరక్షరాస్యులు అధికంగా వున్నందుననే మన దేశం ప్రతి విషయంలోను వెనుకబడివున్నది. ఈరోజుల్లో ఆడవాళ్ళకుకూడా చదువులు అత్యవసరమని చెప్పటకు ప్రస్తుత దేశకాల పరిస్థితులే కారణం. మనదేశం అన్ని రంగాల్లోను ముందంజ వేయడానికి స్త్రీ, పురుషులనే తారతమ్య భేదాలులేకుండ విద్య నభ్యసించాలి.

ఆడవాళ్ళ చదువులుమాత్రం వారి కుటుంబ పరిస్థితులకు అనుగుణంగా వుండాలి. అర్థికంగా వారి కుటుంబాలు బాగుంటే వారు డిగ్రీ చదువులనుకూడా చదవచ్చు. మధ్య తరగతి కుటుంబీకులకు తమ పిల్లలను మెట్రిక్‌వరకు చదివిస్తే సరిపోతుంది.

—దేవాడ లావణ్య.

కట్నపిశాచం

స్త్రీకి విద్య అవసరమా? అనవసరమా? అని చర్చించే కాలం దాటిపోయి, ప్రతివారు తమ కొడుకులతోపాటు కూతుళ్ళను చదివించేపాటి నాగరికత రావడం నేటి మన సమాజపు పురోభివృద్ధికి తార్కాణం. ఇందుకు సంతోషించినా, కాలంతోపాటు మనుషులు, ముఖ్యంగా స్త్రీలు, వారి మనస్తత్వాలు మారితేనేగాని స్త్రీ విద్యలో పురోభివృద్ధి పొందజాలదని చెప్పవలసి వస్తుంది. ఎందుకంటె ఒక కుటుంబంలోని ఇద్దరు మగపిల్లలతోపాటు ఆడపిల్లలనుకూడా సమానంగా చదివించి తగిన వారి కిచ్చి పెండ్లిచేసి సంతోషించాలనుకునే తల్లి తండ్రి ముఖ్యంగా తల్లియైన స్త్రీ తన బిడ్డల విషయంలో కట్నాలు ఇవ్వలేక ఓప్రక్క బాధపడుతూనే తన కొడుకుకు కట్నం లేకుండా, ఓ డిగ్రీఉన్న అమ్మాయిని పెండ్లి చేసేందుకు ఒప్పుకోదు.

తన కొడుక్కి ఎక్కువ కట్నం పుచ్చుకొని తన బిడ్డకు తక్కువ కట్నం ఇచ్చి పెళ్ళిచేసేవారు చాలామంది వున్నారు. స్త్రీయే స్త్రీకి అన్నివిధాల అన్యాయం చేస్తున్నది. ఇందులో అతిశయోక్తి ఏమాత్రం లేదని చెప్పాలి. మన ఆడపిల్లలను చదివించి కట్నంలేకుండ అంతకు తగినవాడికిచ్చి ఆమె జీవితమెలాగ సుఖవంతంచేయాలని కలలుకని చదివించే ప్రతి స్త్రీకూడా తన కోడలిగా ఓ చదువుకున్న అమ్మాయిని కట్నంలేకుండా తెచ్చుకొని తన కొడుకుతో పాటు సమానంగా ఇంటా, బైటా, సంఘములో, సమాజాలలో, తన బిడ్డల పురోభివృద్ధికి, తన భర్త కష్ట సుఖాలతో పాలు పంచుకొని సహధర్మచారిణి కావాలని ప్రతి స్త్రీ కోరుకొన్న రోజునే కట్నమనే పిశాచాన్ని పారద్రోలిననాడు స్త్రీకి విద్య ఎంతవరకు అనవసరమన్న ప్రశ్నే లేకుండా పోతుంది.

—యర్రంశెట్టి పద్మావతి

ఉన్నతవిద్య అవసరం

పెద్ద చదువులు స్త్రీలకు అవసరం లేదనే వారున్నారు. ఆ వాదిన నే నంగీకరించను కట్నాల సమస్యతో స్త్రీ ఉన్నత విద్య ముడిపెట్టడం దేశానికి హానికరం. ఎన్నో సాంఘిక దురాచారాలను అధిగమించి కాలక్రమేణ స్త్రీ జాతి ముందుకు పోతున్నది. స్త్రీలలోని తెలివికూడ దేశాభివృద్ధికి ఉపయోగపడుతున్నదిగదా! ఉన్నత చదువు చదవబట్టే దేశానికి ప్రధాన మంత్రిగా శ్రీమతి సిరిమావో అత్యంత ఉన్నత పదవి నధిష్ఠించి స్త్రీ లోకానికి ఎనలేని ప్రతిష్ఠ తెచ్చింది. ఉన్నత విద్యావతులు కావడంవల్లనే. అనేక మంది గవర్నర్లుగాను, మంత్రులుగాను, శాసన సభ్యులుగాను, ఎంతో మంది డాక్టర్లుగాను, లెక్చరర్లుగాను ఉన్నారు. దేశానికి వీరెంతో సేవజేస్తున్నారు. పెద్ద చదువులు లేనిదే స్త్రీల కట్టి ఉన్నత పదవులు సాధ్యమా?

—చింతా శాంత.

దృక్పథాలు మారాలి

మారుతున్న పరిస్థితుల కనుగుణ్యంగా మన దృక్పథాలు మారాలి! ప్రసూతి, శిశుపోషణ, గృహకృత్యాల గురించి నిర్విచారమైన పరిస్థితులు సమాజంలో ఏర్పడ్డాకోవాలి! స్త్రీలు అజ్ఞానంధకారం నుంచి, సాంఘికమూఢ సంకెళ్ళనుంచి స్త్రీలు విముక్తి పొందాలంటే కనీసం ప్రతి స్త్రీ ఎస్. ఎస్. ఎల్. సి. వరకు విద్య నేర్చుకోవాలి.

దేశ ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికి ముఖ్యంగా-ఆడవారు అందరు విజ్ఞాన వికాసాలకు కృషి జేస్తామని, కనీసం ఉన్నత విద్య నేర్చుకుంటామని, సాంఘిక, ఆర్థిక, విద్య, జాతీయ రంగాలలో తన విద్యుక్త ధర్మం నిర్వహిస్తామని ప్రతి స్త్రీ దీక్ష పూనాలి!

శ్రీమతి దొంకాడవాణి సత్యమూర్తి

భావి పౌరులకు ఉపాధ్యాయిని

స్త్రీకి చదువు అవసరమా, అనవసరమా? (పురుషునితో సమానంగా) అన్న ప్రశ్నకే సమాధానంగా నా అభిప్రాయం స్త్రీకి చదువు చాలా అవసరం! ఒక్క ఉద్యోగం, సంపాదనల లక్ష్యమేకాదు. తాను జన్మనిచ్చిన సంతతిని తీర్చి దిద్ది సత్పౌరులుగా తయారు చేయగల అర్హతలు, అవకాశాలూ స్త్రీకే ఎక్కువగా ఉన్నాయి. నేటి స్వతంత్ర భారతం నిత్య కళ్యాణం పచ్చతోరణంగా, ప్రగతిని సాధించేది ఆ భావి పౌరులేకదా? ముఖ్యంగా నేటి అత్యవసర పరిస్థితిలో స్త్రీకి విద్య చాలా అవసరం. దేశ పరిస్థితి అర్థం చేసుకోవాలి, దేశానికై తా నుపయోగపడాలి. అందుకు స్త్రీకి విద్య అవసరం కాదా!

భావి పౌరుల్ని తయారు చేసే ఉపాధ్యాయ వృత్తికి స్త్రీ చాలా తగినదని, ఆమెలోని సహజ లాలనస్వభావం, సహనం ఆ వృత్తికి చాలా అవసరమని విద్యావంతుల అభిప్రాయం. ఆడది చదివేం చేస్తుంది? అనడిగే వారికి జవాబుగా సరోజినీ నాయుడు, పద్మజ నాయుడు, విజయలక్ష్మీపండిట్, ఇందిరాగాంధి, సుచేత కృపలానీ గురించి చెప్పాలి! వారు స్త్రీలు కాదా? అయినా అవకాశాలుంటే చేయలేవి, చేయరాని పనులు లేవు.

శ్రీమతి ఎన్నార్ లక్ష్మీప్రకాశ్

సమాజంలో మార్పు

దాంపత్య జీవితం ఒక బండివంటిదైతే దానికి భార్యాభర్తలు రెండు చక్రాలు. వీరిలో ఏ చక్రం కొంచెం బలహీనమైనప్పటికి బండిగతి వక్రమార్గాన ఉంటుంది. కనుక, భార్యా భర్తలిరువురు సమానులుగా ఉండాలి. ఈవిధంగా నవనాగరిక సమాజంలో స్త్రీ విద్యావశ్యకత ఎంతైనా ఉన్నది. అవకాశాలు ఉన్న స్త్రీలు ప్రస్తుత సమాజంలోని సాధక బాధకాలు లెక్కచేయక, ధైర్యంగా ముందంజ వేసే పక్షంలో సమాజంలో మార్పు దానంతట అదే వస్తుంది. ఏది ఏమైనా ఒక నూతన శకం ఆరంభమయ్యే ముందు కొంత ప్రళయం సహజం.

ఈ స్వల్ప తాకిడికి తట్టుకొనేటట్టయితే స్త్రీ భవిష్యత్తు గొప్పగా ఉంటుందనడంలో ఎంత మాత్రం సందేహంలేదు. ఈ మార్పు సాధ్యమైనంత త్వరలో జరుగుతుందని ఆశిద్దాం.

—రాధాచౌదరి

ఉద్యోగాలకే చదువులు

పెద్ద చదువులు కేవలం ఉద్యోగాలకై ఆధారపడే స్త్రీలకే అవసరమని నా అభిప్రాయం.

మెట్రిక్ చదివి, చెత్తబుట్టలో పారవేయకుండ మెట్రిక్ చదువును, అభివృద్ధిజేస్తూ, (ఇంటివద్దనే) హిందీ వంటి భాషలను నేర్చుకొనుచు, తోటి వారికి విద్య లేకచో, తనలో ఉండె విద్యను దానముచేయుచు, చక్కటి గృహిణి యనుపించుకొనుట మంచిది. ఈ విధంగా జేసినచో తన గృహానికే కాకుండా దేశమునకు కూడ పేరుతెస్తుంది.

—కె. క్రిష్ణ.

పరిమిత విద్య చాలు

సామాన్య కుటుంబంలోని ఆడపడుచుకు కావలసిన విద్య బి. ఏ; ఎం. ఏలు కావు. నిరక్షరాస్యకంటే కాదు. ఆ వివాహిత స్త్రీ విద్య నభ్యసించునపుడు తల్లినిగాని, తండ్రినిగాని నేటి ప్యాషన్ల కొరకు బాధించక, ఇంటిని, ఇంటివారి పరిస్థితిని గ్రహించి, వారికి అనుగుణంగా నడిచి, తాను ఇతరులకు భారంగా వున్నట్టు ఎప్పటికీ మెలగరాదు. మాతృభాషలో ప్రజ్ఞను సంపాదించి పురాణ కావ్యాలను, ప్రబంధములను అర్థంచేసుకొని ఆచరించే విద్య లభించితే జీవిత సార్థకమని భావించవలెను.

ఇంటి జ్ఞానమే పరిమితి జ్ఞానంగా భావించక విరామకాలములో కావ్య పఠనము కావించి, లోకవ్యవహారములనుకూడ తెలుసుకొనడంలో వెనుకంజ వేయరాదు. స్త్రీ పురుషుల సమాన హక్కులను, మహిళోద్ధరణ ప్రసంగాలుగాని చర్చించడంలో తప్పేమిలేదు. కాని వాటిని నిత్య జీవితంలో యదార్థంగా చూపించే విద్యమాత్రం భారత నారీమణికి అవసరం లేదని నా భావన. తనలో ఏవిధమైన కొరత లేకుండ భర్త దృష్టికి, ప్రేమకు తన హృదయం కేంద్రమైనపుడే స్త్రీ నేర్చిన విద్యకు తగినఫలము లభించును. అంతవరకే ఆమె విద్య అవసరమని నా భావన.

—కావేటి యశోద.

వృత్తివిద్యలు

స్కూల్‌ఫైనల్ పూర్తిచేసిన విద్య బాలికలకు చాలదని నా అభిప్రాయం. స్కూల్‌ఫైనల్ అయిన తరువాత వృత్తి విద్యలు నేర్చుకొనిన వివాహం కానప్పటికి వారు ఇంట్లో ప్రయోగ నవసరం లేదు. ఉపాధ్యాయ వృత్తే తీసుకోండి, రెండేళ్ళ శ్రమపడి చెప్పించినా, స్కూల్లో వుద్యోగం చేయవచ్చు లేదా, ఇంటివద్దే కొంత మంది పిల్లలకు ట్యూషన్లు చెప్పవచ్చును. వివాహం తరువాత భర్త యిష్టమును బట్టి నడుచుకొనవచ్చును. కనుక, స్కూల్‌ఫైనల్ తరువాత ప్రతి బాలిక, గవర్నమెంటు వారు నెలకొల్పి నటువంటి కొన్ని డిప్లొమా కోర్సులో (కుట్లు మొ॥) టీచర్స్ ట్రెయినింగ్ లేక నర్సింగ్ కోర్సు చదివిన, వివాహానికి పూర్వం, అవసరమైనపుడల కుటుంబ పోషణలో, తరువాత దురదృష్ట వశాత్తు అవాంతరాలు యేర్పడిన, బాలికలకు యెంతో ఉపయోగపడుతుంది. భర్తచే విడువబడినను, విడుచువులైన ఇతరుల మీద ఆధారపడక్కరలేకుండ ఈ వృత్తి విద్యలు నేర్చిన బాలిక జీవించగలదు. విద్యావతులైన భాగ్యవంతులలో కూడ స్త్రీలు, కాలక్షేపమునకై, మనస్థిమితమునకై వుద్యోగం చేయవచ్చును.

—కె. పి వతి.

గృహనిర్వహణకు విద్య

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి స్త్రీకి విద్య చాలా అవసరం. నిరక్షరాస్యతను నిర్మూలించడంకోసం ప్రభుత్వంవారు యువతులందరకు స్కూల్‌ఫైనల్ వరకు ఉచితవిద్యను ప్రవేశపెట్టారు. దీనివలన చాలామంది ప్రజలకు సౌకర్యంకలిగింది.

గృహస్థు ధర్మాన్నుననుసరించే ప్రతి స్త్రీకి విద్య చాలాఅవసరం. తన గృహకృత్యములు సక్రమంగా సరిదిద్దుకొనుట. పిల్లల బాగోగులు, భర్త సుఖశాంతులను చక్కబెట్టుకొను సామర్థ్యం కలిగివుంటుంది. నిరక్షరాస్యులైన గృహిణికి సామాన్యంగా వీటినర్థంచేసుకుని, చక్కదిద్దుకునే శక్తివుండకపోవచ్చు. ఇట్టి స్వవిషయాలను సరిదిద్దుకునే నిమిత్తం కనీసం ఎనిమిదవ తరగతి చదివి వుండేచాలా.

స్త్రీ తన గృహస్థ ధర్మాన్ని నిర్వర్తించుకోవడంకోసం భర్తను, పిల్లలను సంరక్షణ చేసుకొని అన్యోన్య ప్రేమానురాగాలతో చిలుకా గోరింకలవలె కాపురం సుఖదాయకంగా జరిగిపోవాలంటే స్త్రీ స్కూల్‌ఫైనల్‌గాని అంతకు తక్కువైన ఎనిమిదవ తరగతిగాని చదువు అమెకు మంచి దోహదంచేస్తుందనడంలో అతిశయోక్తిలేదు.

శ్రీమతి కూనపరెడ్డి పార్వతి.

గృహకృత్యాల నిర్వహణకు తోడ్పడే విద్య

ఈ ఆధునిక యుగంలోకూడా నేటికీ, స్త్రీకి విద్య అవసరమని వాదించే వారు మనలో చాలా మంది వున్నారు. మా అమ్మాయికి చాకలివద్దులు వ్రాయడం అంతవరకు చాలు. ఆడపిల్లలు ఎంత చదివినా వంటయింటికుండేలుగా భావిస్తారు కాని నేటి నాగరిక యుగంలో మగవారితో బాటే స్త్రీలకు కూడా సమానహక్కులు వచ్చాయి. డాక్టర్, లాయర్‌గానే కాక, ఇంజనీరుగాకూడా దర్శనమివ్వబోతున్నారు. వివిధ రంగాలలో ముందంజవేస్తున్నారంటే స్త్రీలు ఈ కాల ప్రభావాన్నిబట్టి ఆశ్చర్యపడవలసిన దేమీ లేదనుకుంటా. ప్రభుత్వం ఆడపిల్లలకు ఎస్.ఎస్.ఎల్.సి. దాకా ఉచిత సౌకర్యాభివృద్ధి కలిగించింది. ఎస్, ఎస్. ఎల్. సి. దాక జీతం కట్టనవసరంలేదు కాబట్టి అంతవరకు చదివి ఆగితే మంచిది.

ఆ పైన నేర్చుకోవల్సిన పనులు చాల వున్నాయి, వంటపని, కుట్లు కుట్టు కోవడం, పని మనుష్యులు రానప్పుడు ఎవరిపనులువారు స్వయంగా చేసుకోవాలి. పెద్దచదువులు చదివి వుద్యోగాలుచేస్తూ వివాహం విషయంలో తల్లిదండ్రులకు బాధను కలుగచేసే బదులు, యుక్తి వయసు రాగానే వివాహం చేసుకొని శ్రీవారికి యిష్టమైతే ఉద్యోగంచేస్తూ, లేనిచో గృహ బాధ్యతలను నేర్పుతో దిద్దుకోవడంలోనే వుంది ఆనందం. కొందరు చదువుకొన్నామనే అతిశయంతో గీర్వాణంపోతూ సోమరిలా తయారవుతారు. ఇలా తయారవడానికి కారణం పెద్దవారనే చెప్పాలి. వారి సొంతపనులుకూడ పనివాళ్ళమీద ఒదిలేస్తారు. వారికన్న పరిమితంగా చదువుకున్నవారు అన్ని విషయాలలో వెయ్యిరెట్లు మేలు. అటువంటివని ఇటు ఇంట్లో పనులు స్వయంగా చేసుకో గలుగుతారు.

చేయు ఎదిగిన ఒకామె చదివినిషి రానిరోజు యిట్లా పని చేసుకోలేక, పిల్లలను సముదాయించలేకా ఏడుస్తూ కూర్చునేది. అయిల్లాలిని చూస్తూవుంటే ఒక వైపు నవ్వు, మరొకవైపు జాలి వేస్తుండేవి. యేటికి అవి నేర్చుకోకపోతే! యిలాగే ఉంటాయి. బాధలు. ఈరోజులలో ఆడపిల్లల చదువు "ప్యాషన్‌లా" తయారైంది. తల్లిదండ్రులు అబ్బాయి చదువుకున్న, అమ్మాయిల చదువుల విషయంలోనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారనడంలో సందేహంలేదు, కొందరి విషయంలో ఉద్యోగం పురుషలక్షణం అనే పదం అడుగంటుతూవుంది. మగవారికున్న, స్త్రీలకే త్వరలో ఉద్యోగాలు దొరుకుతున్నాయనడం వాస్తవమేమో!

స్మరించి రాగానా పడిందన్నట్లుగా-ఆడపిల్లల చదువుల విషయంలో లాభ నష్టాలు రెండు వున్నాయి. ఎక్కువగా నష్టమనే చెప్పాలి. చదివిన చదువు వృథా చెయ్యడం దేనికి. తన ఖర్చుకున్న ఉపయోగ పడతాయిగదా అని యింట్లోని వారికి నచ్చజెప్పి ధైర్యంగా ఏదో ఒక ఉద్యోగం చేస్తూవుంటే. ఇరుగు పొరుగు హేళనలు, రకరకాలయిన అపవాదులు వేస్తూ బుద్ధిగల అమ్మాయిని బజార్లపాలు చేస్తారు. దానికి తట్టుకోలేని ఆ అమ్మాయి అంతితో వుద్యోగం వదులుకుంటుంది. కొద్దిపాటి ఉద్యోగస్థుల బ్రతుకులు అధికధరలు, చాలీచాలని జీతాలతో అబ్బాయిలతోపాటు అమ్మాయిలకు చదువు చెప్పించాలని తాపత్రయపడి చెప్పిస్తారు. తీరా తర్వాత ఏదో చిన్న సంబంధంచూసి చేస్తారు.

ఈ నాడు ప్రతియువతి తనకు చదువుకున్న భర్త కావాలనే కోరుకుంటూంది. సామాన్యులు, మధ్య తరగతికి చెందినవారు చదువుకున్న అబ్బాయిని అల్లుడిగా తేవాలంటే ఎంత కిట్నాయిస్తే వస్తాడో ఆలోచించండి. ఆ తల్లిదండ్రుల భావ యింతా అంతా కాదు. మాటలతో వర్ణించి చెప్పలేము. అందువలన ఈ నాటి సామాన్యపు బాలికలు లేని ఆశలు కల్పించుకోక కుటుంబ పరిస్థితులను బట్టి చదువుకొని తమ తల్లిదండ్రులకు అనుకూలంగా తోడ్పడితేనే ఆ తల్లిదండ్రులకు బరువు కాగల ఆడపిల్లలు కొంచెం బరువు దింపిన వారవుతారు. ఆర్థికంగా స్తోమత కలవారు అయితే వేరే ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆ అమ్మాయి గ్రాడ్యుయేట్ అయినా ఫర్వాలేదు. ఎదుటి వారితో సరితూగ గల సాహసం వుంది కాబట్టి చదువుకున్న అమ్మాయి అని సందేహించినా అనుకున్న దానికంటే ఇంకో నాల్గువేలు యిస్తే మహా చక్కగా సమస్య తీరిపోతుంది. ఇంతకీ నా సలహా సామాన్యులకు తగ్గట్టు తగుస్థాయి వరకు చదువుకుని భర్తకు చేదోడు, వాదోడుగా సహకరించి పెద్దల మన్ననలను పొందిననాడే సంసారం స్వర్గతుల్యం చేసుకుంటూ మధురానుభూతి పొందగల్గుతాడు.

—బొందలపాటి పాప

పై చదువులు కావాలి

ఇప్పుడు మన ప్రభుత్వం స్త్రీ విద్య ఆవశ్యకతను గుర్తించి స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ ఎన్నో శాసనాలను అమలు పెడుతున్నది. బాలికలకు ఎస్. ఎస్. ఎల్. సి. వరకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించింది. అంతే కాకుండా పై చదువులలో కూడా స్కాలర్‌షిప్‌లను యిస్తున్నది. మరి అటువంటప్పుడు మన అమ్మాయిల్ని ఎందుకు మాన్పించాలి? మాన్పించడానికి నాకు కారణాలు కనిపించడం లేదు. అబ్బాయిలతో పాటుగా అమ్మాయిల్ని కూడా భావి భారత దేశానికి ఉపయోగపడేటట్టుగా చెయ్యాలి. అంతేకాని అమ్మాయిల్ని యింట్లో పారికే కూర్చోపెట్టడం ఏం భావ్యం? మన అమ్మాయిల్ని మామూలు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష కాగానే డిగ్రీ కోర్సులను గూడ చదివించడం మంచిది, అందుకని ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల; దేశ భవిష్యత్తు కోసం దూరంగా ఆలోచించి తమ ఆడపిల్లల చదువులను స్కూల్‌ఫైనల్, లేక మెట్రిక్‌తో ఆపు చేయక పైచదువులకు ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాను.

—సత్యశ్రీ

[స్త్రీ విద్యపై చర్చను ఇంతటితో నిలిపివేస్తున్నాము—

ఎడిటర్]

టేబిల్ క్లాత్ మూలలకు డిజైన్

—కడార్ల శేషయ్య, మిర్యాలగుడా.

వరకట్నాలు

ఇదివరలో కన్యాశుల్కాలైతే, ఇప్పుడు వరశుల్కాలు. ఏదో ఒక రూపంలో ఈ దురాచారం మన సంఘాన్ని—ముఖ్యంగా మధ్యతరగతివారిని—పీడిస్తూనే వున్నది.

ప్రచారంవల్ల దీన్ని తగ్గించగలమా? అయితే శ్రీ కందుకూరి వీరేశలింగం, శ్రీ గురుజాడ అప్పారావుగార్ల కాలం నుంచి ప్రచారం సాగుతున్నా తగ్గ లేదేమి?

ప్రభుత్వ శాసనాలవల్ల దీన్ని తొలగించగలమా? కేంద్ర శాసనానికి ముందే శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి కృషిద్వారా రూపొందిన చట్టం ఆంధ్రప్రదేశ్‌లో అమలులోకి వచ్చింది. అయినా, తొలగ లేదేమి?

ఈ రెండు చర్యలు ఆశించినంత ఫలితాల నివ్వనప్పుడు ఈ దురాచార నిరోధానికి మరొక మార్గం కలదా?

వివాహ సంబంధాలను తల్లిదండ్రులు నిశ్చయించడమే ప్రస్తుతం సర్వసాధారణంగా జరుగుతున్నది. ఇందుకు చూరుగా యువతీయువకులు (పరస్పరానురాగమే ప్రేరణగా) వాటిని నిర్ణయించుకొనడమే కట్నాల పద్ధతికి స్వస్తి చెప్పగలదా? ఈ కొత్త పద్ధతివల్ల సంఘానికి లాభంకంటె, నష్టమే అధికంగా కలిగే ప్రమాదం వున్నదా?

మేము వేస్తున్న ఈ ప్రశ్న లన్నింటిని దృష్టిలో పెట్టుకొని, మా సోదరీమణులు ఈ సమస్యను క్లుప్తంగా (500 మాటలలో) చర్చిస్తూ "వనితావని" శీర్షికకు లేఖలను వ్రాయవలసిందిగా మనవి. వాటి ప్రచురణ వచ్చే మంగళవారం సంచిక (15-9-64) నుంచి ప్రారంభిస్తాము.

—ఎడిటర్ "ఆంధ్రజ్యోతి"

గృహ వైద్యం:

కలరా వ్యాధి

కలరా వ్యాధి మన దేశంలో ప్రాచీనకాలం నుంచి వ్యాప్తి చెంది వున్నది. క్రీ.శ. 1817 సంవత్సరంలో ఈ వ్యాధి ఎక్కువగా వ్యాపించి అనేక లక్షల మందిని ధ్వంసం చేసి, వైద్య ప్రపంచమును సంతోషపు తుఫాను లేపినది. 19 వ శతాబ్దమంతా, ఈ విధంగా ప్రపంచంలో అచటచట వ్యాప్తి చెంది వున్నది. 1830 సంవత్సరం నాటికి యూరపు ఖండమునకు వ్యాప్తి చెందినది. 1832 సంవత్సరం నాటికి అమెరికా ఖండం చేరుకొన్నది. అమెరికా ఖండమున ప్రత్యేక ఆరోగ్య సౌకర్యము లుండుటచేత 1892 సంవత్సరం నుంచి ఇంతవరకు లేకుండ నిరోధింప బడినది. యూరప్‌లో మాత్రం 1925 సంవత్సరం వరకు వుండి అచటి ప్రత్యేక పారిశుద్ధ్య సౌకర్యములవల్ల అంతర్హిత మయినది.

ఆరోగ్య సౌకర్యములు లేని మన ఆసియా దేశములలో ఇప్పటికిని ఈ వ్యాధి వీరవిహార మొనర్చుచున్నది. క్రీస్తుశకం 1930 సంవత్సరమున మన దేశమున కలరా వ్యాపించి 3,37,000 మందిని తన పొట్టబెట్టుకొన్నది. 1950 లో వచ్చిన కలరా వ్యాధి 2 లక్షల మందిని హతమార్చింది. అదే సంవత్సరమున గుడివాడ పట్టణమున కలరా తీవ్రముగ వ్యాపించివున్నపుడు ఏబది కేసులవరకు మేము చికిత్స చేయగల్గితిమి. అందులో అయిదు కేసులు తప్ప మిగిలినవన్ని సురక్షితంగా నివారణ చేయబడినవి. ఇది అంతా ఆధునిక వైద్య శాస్త్రం అభివృద్ధి చెందుటచేతనే! మరునటి సంవత్సరమున బర్మా దేశమున ఈ వ్యాధి ప్రబలినది. అచటి నుంచి మరొక దేశానికి ఈ వ్యాధి వ్యాపారుల వల్ల, తీర్థయాత్రికులవల్ల ఎక్కువగా వ్యాపించుచున్నది. కలరా కేవలం నీటివల్ల, భోజన పదార్థములవల్లనే కాక "కలరా వాహకులు"వల్ల కూడ

యంత్రపరికరాల, విడిభాగాల ఉత్పత్తి

గత దశాబ్దంలో ఇండియా గణనీయమైన అభివృద్ధి సాధించినట్టు టోక్యోలో ప్రకటన

టోక్యో, సెప్టెంబర్ 6—

గత దశాబ్దంలో యంత్రపరికరాలు, విడిభాగాలను ఎక్కువగా ఉత్పత్తిచేసే సంస్థల సంఖ్య ఇండియాలో గణనీయంగా పెరిగినదని ప్రపంచబ్యాంకి తన వార్షిక నివేదికలో పేర్కొన్నది.

దీనివల్ల దేశీయఅవసరాలకు దిగుమతి చేసికొనే యంత్ర పరికరాలు, ఇతర వస్తువుల సంఖ్య కొంతవరకు తగ్గినదని ఈ నివేదిక తెలియజేసింది.

అయితే విదేశీ మారక ద్రవ్యం కొరత దృష్ట్యా ఉత్పత్తిదారులు తమ దిగుమతి అవసరాలన్నింటినీ కొనుగోలు చేసికొనలేక పోతున్నారని, దానివల్ల యంత్రపరికరాల ఉత్పత్తిశక్తి పూర్తిగా వినియోగింపబడడం లేదని ఈ నివేదిక తెలియజేసింది.

ప్రపంచ బ్యాంకికి అనుబంధించిన అంతర్జాతీయ అభివృద్ధి బ్యాంకి అందజేసిన ఋణ సహాయంవల్ల ఇండియాలోని మూడు జరీ పరిశ్రమలు, వాణిజ్య వాహనాలు, పారిశ్రామిక యంత్రాలు, నిర్మాణపు పరికరాలను ఉత్పత్తి చేసే సంస్థలు ఇంతవరకు తమకు అవసరమైన విడిభాగాలను, వస్తువులను పెద్దఎత్తున దిగుమతి చేసికొనడానికి వీలుకలిగింది.

ఈ విధంగా వారు ప్రస్తుత ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించుకొని, ప్రధానమైన వస్తువుల ఉత్పత్తికి వీలు ఏర్పడింది.

ప్రత్యక్షంగా యంత్రపరికరాలవంటి వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలకు 1965 మార్చి 31 వ తేదీనాటికి నూటికి 30 వంతులు మేరకు ఋణ సహాయం పెంపొందించేటట్టు చేయడం అవసరమని ఈ నివేదిక పేర్కొన్నది.

విడిభాగాల కొరతను ఎదుర్కొంటున్న భారతీయ కట్టడపు (నిర్మాణం) పరిశ్రమ అంతర్జాతీయ అభివృద్ధి సంఘం ఋణంవల్ల ప్రయోజనం పొందగలదని ఈ నివేదిక తెలిపింది.

కట్టడపు పనికి అవసరమైన యంత్రాలు ఇండియాలోనే తయారుచేయడానికి, విడిభాగాల దిగుమతికి కూడా నిధులు సమకూర్చబడుతున్నవని కూడా నివేదిక వివరించింది.

విడిభాగాలు తగినంతగా నిల్వచేసి, వాటిని సత్వర పంపిణీకి కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసికొంటున్నట్టుకూడా ఈనివేదిక వెల్లడించింది.

దీనివల్ల ఇండియా అంతటా వివిధ ప్రాజెక్టులు, ముఖ్యంగా ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు సత్వరంగా నిర్మాణానికి ఇది తోడ్పడుతుంది.

ప్రపంచ బ్యాంకి ఋణాలను స్వీకరించడంలో ఇండియా దే ప్రథమ స్థానమని, రెండవ స్థానం జపాన్‌దని ప్రపంచ బ్యాంకి నివేదిక తెలియజేసింది.

అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ డైరెక్టర్‌తో శ్రీ కృష్ణమాచారి చర్చలు

టోక్యో, సెప్టెంబర్ 6—ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నే డిక్కడ అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ స్విట్జర్‌తో సంభాషణలు జరిపారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, అభివృద్ధి చెందుతున్న దేశాల సంబంధాలను గురించి శ్రీ కృష్ణమాచారి చర్చించినట్టు తెలుస్తున్నది.

అమెరికా ఆర్థికమంత్రి గ్లిన్ డిల్లాన్‌ను కూడా శ్రీ కృష్ణమాచారి కలుసుకొన్నారు.

ఇండియా అభివృద్ధి ప్రణాళికలపట్ల అమెరికా ఆసక్తిని గురించి, ఇండియా చతుర్థ ప్రణాళిక సన్నాహాలను గురించి డిల్లాన్‌తో కృష్ణమాచారి చర్చించారు.

ప్రపంచ బ్యాంకి సమావేశం ముగిసిన తర్వాత భారత ప్రభుత్వం ఆహ్వానంపై ఇండియా పర్యటించ మన్న వఛ్చిమ జర్మన్ ఆర్థిక మంత్రిని కూడా శ్రీ కృష్ణమాచారి కలుసుకొన గలరని అనుకొంటున్నారు.

ఎయిడ్ ఇండియా క్లబ్ దేశాల ఆర్థిక మంత్రులను కృష్ణమాచారి సాధ్యమైనంత ఎక్కువసార్లు కలుసుకొంటారు.

భారత ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి నే డిక్కడ మాట్లాడుతూ అంతర్జాతీయ ద్రవ్యనిధి వనరులను ఎక్కువగా ఖర్చు పెట్టాలని కొన్ని అభివృద్ధిచెందిన దేశాలు చేసిన మూడవ అభివృద్ధిపథంలోని దేశాలకు ఏమంత ఎక్కువగాతోడ్పడలేదని చేస్తారు.

దీనివల్ల అభివృద్ధి చెందిన దేశాలు వాణిజ్యం, అసమానతలను తాత్కాలికంగా లాంగించడానికి తోడ్పడుతుందని, కాని అభివృద్ధి పథంలోని దేశాల సమస్యల విషయంలో దీర్ఘకాలిక పరిష్కార మార్గం అవసరమని ఆయన ఇక్కడొక ఇంటర్వ్యూలో చెప్పారు.

రేపటి నుంచి ఇక్కడ ప్రారంభం కానున్న ప్రపంచ బ్యాంకి, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశంలో చర్చకు వచ్చే ప్రతిపాదనలో ఇది ఒకటి.

ప్రపంచ బ్యాంకి తన అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ ఆర్థిక సంస్థకు ఋణం ఇచ్చి, ఆ ఋణాన్ని ఐదుగు దేశాలలో ప్రయోజనకరమైన పరిశ్రమలకు అప్పుగా ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నది రేపటి సమావేశంలో చర్చకు వచ్చే మరొక ప్రతిపాదన.

ప్రపంచ బ్యాంకి ఆయా ప్రభుత్వాల హామీ లేకుండా సరాసరి ప్రయోజనకర పరిశ్రమలకు అప్పు ఇచ్చే అధికారం లేదు.

ఈ ప్రతిపాదన గనుక ఆమోదించబడినట్టయితే ప్రపంచ బ్యాంకి నుంచి నిధులు తీసికొనడం మరింత తేలిక కాగలదు.

"కేరళ పరిస్థితి దురదృష్టకరం"

ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—కేరళ రాజకీయాలలో ఇటీవల వచ్చిన పరిణామాలు "దురదృష్టకరమైన"వని ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి వర్ణించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుండా అవిశ్వాసతీర్మానాన్ని ఎదుర్కొనడానికే శ్రీ శంకర్ సిద్ధంగా వున్నారని ఆయన చెప్పారు.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనను 15 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు సమర్థించడం "క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని" ఆయన పేర్కొన్నారు.

కేరళ వెళ్ళిన శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రత్యర్థి వర్గానికి చెందిన 15 మంది సభ్యులను శంకర్ మంత్రివర్గం పట్ల తమ వైఖరిని మార్చుకొనవలసిందిగా నచ్చచెప్పడానికి యత్నించారని శ్రీ శాస్త్రి అన్నారు.

శాసనసభలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనను వారు బలపరచడం సక్రమమైనది కాదని ఆయన అన్నారు.

కేరళ మంత్రివర్గంపై కాంగ్రెసు వాదులు చేసిన ఫిర్యాదులను పరిశీలించాలని రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎన్. ఎన్. మిశ్రా సూచించినట్టు తెలుస్తున్నది.

కేరళలో రాజకీయ పరిస్థితి

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఎనిమిదవతేదీన చర్చించగలదట

తిరువేంద్రం, సెప్టెంబర్ 6—శ్రీ పాటిల్ నే డిక్కడ పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ నెల ఎనిమిదవ తేదీ సాయంత్రం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఢిల్లీలో సమావేశమవుతున్నదని, ఆ సమయానికి కేరళ మంత్రివర్గంపై ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానం చలికాలు తెలియగలవని, అప్పుడు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం తగు చర్యలు తీసుకొనగలదని చెప్పారు.

అవిశ్వాస తీర్మానం గనుక నెగ్గినపక్షంలో శ్రీ శంకర్ మంత్రి వర్గం ఆపద్ధర్మ ప్రభుత్వంగా పనిచేయడాలదని ఆయన తెలిపారు. ఇందుకు అధిష్ఠానవర్గం కాని, కాంగ్రెసు అధ్యక్షుడు కాని అంగీకరించగలరని తాను భావించడం లేదన్నారు.

కాంగ్రెసు ప్రతికూల వర్గం వెనుక ఏ "శక్తులు" పనిచేస్తున్నవని భావిస్తున్నారో తెలుపవలసిందిగా కోరగా, ఆ విషయాలపై తానిక చర్చించదలచలేదని, ఈ విషయంలో "రబ్బు" పని చేసిపుండవచ్చునని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ వ్యాఖ్య

కాంగ్రెస్ ప్రత్యర్థివర్గం వారు శంకర్ మంత్రివర్గాన్ని బలపరచబోమని పునరుద్ఘాటించినందువల్ల మంత్రివర్గం రాజీనామా చేయాలని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నే డిక్కడ కేరళ రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించారు.

కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ ప్రతిపత్తిని కోరాలని కూడా ఆయన కోరారు.

శ్రీ కామత్ వ్యాఖ్య

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ కేరళ రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ శంకర్ రాజీనామా చేయడం గౌరవప్రదం కాగలదని అన్నారు.

శ్రీ కామరాజ్ కేరళ పర్యటన

తిరువేంద్రం, సెప్టెంబర్ 6— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ కేరళలో రెండు రోజులపాటు పర్యటించే నిమిత్తం ఈ నెల 20వ తేదీన ఇక్కడకు రానున్నారు.

శ్రీ కామరాజ్ రాష్ట్రంలో మొత్తం నాలుగు జిల్లాలలోను పర్యటించి బహిరంగ సభలలోను, కాంగ్రెసు కార్యకర్తల సమావేశాలలోను ప్రసంగిస్తారు.

పట్టణ ప్రాంతాల ఆర్థిక వనరులు

పెంపొందించే విషయమై హైదరాబాద్‌లో సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 6—పట్టణ ప్రాంతాల ఆర్థిక వనరులను పెంచడానికి గల మార్గాలపై సిఫారసు తుదిరూపమిచ్చే నిమిత్తం స్థానిక పరిపాలనా శాఖ మంత్రుల ఉపసంఘం రేపు ఇక్కడ సమావేశమౌతున్నది.

ఈ ఉపసంఘంలో మహారాష్ట్ర, బెంగాల్, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ మంత్రులు వున్నారు. అన్ని రాష్ట్రాలకు చెందిన మున్సిపల్ వ్యవహారాల మంత్రుల సమావేశంలో ఈ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ ఉపసంఘం సమావేశానికి ఈ వాలుగు రాష్ట్రాల స్థానిక పరిపాలనా శాఖ కార్యదర్శులు కూడా హాజరౌతారు.

ఈ ఉపసంఘంలో సభ్యుడైన పంజాబ్ మంత్రి మాత్రం హాజరు కావడం లేదు.

విద్యార్థి గృహాల నిర్మాణం

యూనివర్శిటీలకు లక్ష రూపాయల మేరకు ఇవ్వడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— విద్యార్థి గృహాల నిర్మాణానికి లక్ష రూపాయల మేరకు యూనివర్శిటీలకు సహాయం చేయడానికి ఉద్దేశించిన పథకాన్ని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రారంభించింది.

ప్రతి గృహంలోను వంద మంది విద్యార్థులు ఒకే సారి చదువు కొనడానికి అవకాశం కల్పిస్తారు. దానిలో ఒక గ్రంథాలయం, తదితర సౌకర్యాలు వుంటాయి.

గ్రంథాలయానికి పుస్తకాల కొనుగోలుకు, నిర్వహణకు గ్రాంటులను మంజూరు చేస్తారు.

తంతి, తపాల శాఖ ఉద్యోగుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—తంతి, తపాలా శాఖలో స్వల్పాదాయ ఉద్యోగుల పిల్లలకు స్కాలర్ షిప్‌ల సంఖ్యను పెంచడానికి గల మార్గాలను కనుగొనవలసిందిగా కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా తంతి, తపాల శాఖ బోర్డును కోరారు.

ప్రస్తుతం సాంకేతిక విద్యకు ప్రతిపాదించిన రెండువందల స్కాలర్‌షిప్‌లను బహుశాకరిస్తున్నారు. ఈ స్కాలర్‌షిప్‌లను తంతి, తపాలా శాఖోద్యోగుల సంక్షేమ సంస్థ నుంచి ఇస్తున్నారు.

రైతులకు సహకార సంఘాల ఋణాలు

ఈ ఏడాదిలో గణనీయంగా పెరిగినట్టు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— వ్యవసాయ కార్యక్రమాల కోసం సహకార సంఘాల ఋణాలు గణనీయంగా పెరిగినట్టు అధికారిక రీత్యా ప్రకటించారు.

1963-64 లో స్వల్పకాలిక, మధ్యకాలిక వ్యవసాయ ఋణాల క్రింద 290 కోట్ల రూపాయలను సహకార సంఘాలు ఇవ్వడం జరిగిందని, 1962-63లో ఈ ఋణం 250 కోట్లు మాత్రమేనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 1965-66 నాటికి ఈ ఋణం నాలుగు వందల కోట్ల రూపాయలు కావచ్చునని కూడా ఆ ప్రకటనలో వివరించారు.

ముగ్గురు పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 —మాజీ ఎం.ఎల్.ఎ. సభ్యులైన శ్రీ ఆర్. పి. సిన్హా, శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి (రాజ్యసభ సభ్యులు) శ్రీ రాజేంద్రనాథ బాడువా (లోకసభ సభ్యుడు) లను నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో సభ్యులుగా చేర్చుకున్నారు.



హైదరాబాద్ సమీపంలో ప్రేలుడు వస్తువుల ఫ్యాక్టరీకి మూడవ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేసినప్పటి చిత్రం

కాంగ్రెస్ సభ్యులు, మంత్రుల మధ్య సంబంధాలు

ప్రధాని శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 — సభ్యులు, మంత్రుల మధ్య సంబంధాలను పెంపొందింపచేయడానికి అయిదుగురు లేక ఆరుగురు మంత్రులలో కమిటీని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడు సూచించారు.

ఈ కమిటీ కనీసం వారానికొక సారి రెండు గంటల చేపు సమావేశం కావాలని ఆయన అన్నారు.

ఇతర మంత్రిత్వ శాఖలకు సంబంధించిన సమస్యలపై చర్చ వచ్చినపుడు, ఆ మంత్రు కూడా ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరవచ్చునని ఆయన చెప్పారు.

సామాన్య ప్రజలకు వైద్య సౌకర్యాల కల్పన

ప్రభుత్వం, డాక్టర్లు సంయుక్తంగా కృషి చేయాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—దేశమంతటా సామాన్య ప్రజానీకానికి వైద్య శాస్త్ర ప్రయోజనాలు లభించేయడానికి వీలుగా ప్రభుత్వం, వైద్య వృత్తిలో నున్నవారు సంయుక్తంగా కృషి చేయాలని రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నేడు కోరారు.

డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ ఇంద్రప్రస్థ ఎస్టేట్‌లో కొత్తగా నిర్మించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ, భారతీయ ప్రజల ఆరోగ్య స్థాయి చాలా తక్కువకావడం, జాతీయ నిర్మాణ కృషికి విజయవంతం కావడానికి తీవ్ర అవరోధంగా వున్నదని చెప్పారు.

ప్రభుత్వం, వైద్యవృత్తిలో నున్నవారు సంయుక్తంగా కృషిచేసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన చెప్పారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు నిర్మించిన ఈ కొత్త భవనం వైద్య వృత్తిలో నున్న వారికి ప్రయోజన కరమైన విద్యా కేంద్రంగా రూపొందగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ నూరీ నయ్యర్ ఇదే సందర్భంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వారి జనరల్ ప్రార్థనా వనర్స్ కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తూ, వ్యాధులను నిర్మూలించి, ప్రజారోగ్యాన్ని మెరుగు పరచడంలో వైద్యవృత్తి ప్రధాన పాత్ర వహించాలన్నారు.

సాధారణ వైద్యవృత్తిని నిర్వహించే వారికి పునశ్చరణ తరగతులు నిర్వహించడానికి ఈ కళాశాల చాలా తోడ్పడగలదని ఆ మె చెబుతూ, దేశంలోని అన్ని ప్రాంతాలలో ఇటువంటి కళాశాలలు విరివిగా నెలకొల్పడానికి కృషి జరగగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీనగర్, సెప్టెంబర్ 6—ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, తదితర కేంద్ర నాయకులతో చర్చలు జరపడానికి షేక్ అబ్దుల్లా రేపు న్యూఢిల్లీ వెడుతున్నారు.

పాకిస్తాన్ నుంచి సర్వోదయ నాయకుడు తిరిగి వచ్చేవరకు అబ్దుల్లా ఢిల్లీలో వుంటారు.

మొత్తం నాగభూమిలో ఆనందోత్సాహాలు

యుద్ధ విరమణ ఒప్పందం అమలు సందర్భంగా అభినందన సభలు

కోహిమా, సెప్టెంబర్ 6—

నాగభూమి, మణిపూర్ అంతటా నేడు అభినందన దినోత్సవం జరిగింది.

నాగభూమి, మణిపూర్‌లోని కల్లోలిత ప్రాంతాలలో సైనిక చర్యలు, విద్రోహచర్యల విరమణ సందర్భంగా ఈ ఉత్సవం జరుపబడింది.

గత నెలలో ప్రభుత్వం, అజ్ఞాత నాగ విద్రోహుల మధ్య జరిగిన శాంతి ఒప్పందం నిన్న అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చింది.

నాగభూమి రాజధాని అయిన కోహిమాలో నిన్న అర్ధరాత్రి, నేటి ఉదయం అన్ని చర్చీలలో ప్రార్థనలు జరిగినవి.

కోహిమా ప్రజలు చర్చిగంటలు మ్రోగిస్తూ ప్రార్థన గీతాలను పఠనరూపంగా ఆలాపించారు.

ఆత్యంత ఉత్సాహంతో, ప్రజలు రోడ్ల వెంబడి నృత్యాలు కూడా చేశారు.

మొకోచాంగ్, టమన్ సంగ్ లోను, రాష్ట్ర మంతటా ఇదే విధంగా ఉత్సవాలు జరిగినట్టు వార్తలు చేరినవి.

శాంతి ఒప్పందం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇంతవరకు ఎటువంటి సంఘటనలు జరిగినట్టు వార్తలు రాలేదు.

ఈ రోజు నాగభూమి చరిత్రలో కొత్త మలుపు అని శాంతి సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్రంలో గత దశాబ్దంనుంచి సాయుధ సంఘర్షణలవల్ల కల్లోల పరిస్థితిలో నున్న నాగభూమిలో శాంతికి, స్వేచ్ఛకు స్థానం ఏర్పడింది.

ఇప్పుడు రాష్ట్రంలో సుస్థిరశాంతి సాధనకు అవసరమైన సంప్రతింపులను స్వేచ్ఛగా జరపడానికి ఇరువర్గాలవారికి అవకాశం ఏర్పడింది.

శాంతి ఒప్పందం ఉద్యమం జరుపుకొనడానికై నేటి మధ్యాహ్నం కోహిమాలో బహిరంగ సభ జరిగింది. నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షిలు ఆవో ఈ సభలో ప్రసంగించారు.

సాయంకాలం జరిగిన మరొక సభలో రెవరెండ్ మైకేల్‌స్కాట్ ప్రసంగించారు.

శాంతి ఒప్పందం షరతులు ననుసరించి ప్రారంభంలో ఒక నెల వరకు ప్రస్తుత యుద్ధ విరమణ అమలులో వుంటుంది.

అజ్ఞాతంలో వున్న నాగ నాయకులను శాంతి చర్చలు జరిపే సమావేశ స్థలికి తీసుకువచ్చేటట్టు చేయడం దీని ప్రధాన లక్ష్యం.

అభినందన దినోత్సవం సందర్భంగా పీల్లాంగ్‌లోని దినామహల్‌లో కూడా నేడు సామూహిక ప్రార్థనలు జరిగినవి.

అస్సాం, నాగభూమి గవర్నర్ శ్రీ విష్ణు సాహాయ్ ఈప్రార్థనసమావేశంలో మాట్లాడుతూ, విద్రోహ చర్యల విరమణ నాగభూమి ప్రజలకే కాక, మొత్తం భారతదేశ ప్రజలకే ఎంతో భారాన్ని కొలగించినదని అన్నారు.

నాగ ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని స్వర్గీయ నెహ్రూ ఆకుర్తత చెందుతూ వుండేవారని, శాంతి పునరుద్ధరణలో నాగా ప్రజలకు తోడ్పడడానికి ఆయన తన విధానాన్ని అర్థంచేసుకోవడం కోసం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ షిలు ఆవో ఆధ్వర్యంలో ఏర్పడిన నాగ నాయకుల బృందం ఇటీవల ఢిల్లీ వచ్చి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో చర్చలు జరిపారు.

జంటనగరాలలో లోపభూయిష్ఠమైన బియ్యం పంపిణీ

ముఖ్యమంత్రితో చిల్లర వర్తకుల ప్రతినిధుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 6—జంటనగరాల ఆహారధాన్యాల చిల్లర వర్తకుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సీర్నం సత్యనారాయణ గుప్త, సమాఖ్యకు చెందిన కొంగి నలుగురు సభ్యులు నేడు ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని, నగరంలో లోపభూయిష్ఠంగా వున్న బియ్యం పంపిణీ గురించి చర్చించారు.

ఆహార శాఖను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహించాలని శ్రీ గుప్త కోరినట్టు తెలుస్తున్నది. ఆ విధంగా ముఖ్యమంత్రి ప్రజలలో విశ్వాసం కలుగచేయగలరని చెప్పినట్టు తెలుస్తున్నది.

బియ్యం విక్రయించే చిల్లర దుకాణాలను తగ్గించిన ఫలితంగా పరిస్థితి దిగజారిందని కూడా పేర్కొన్నారు.

చిల్లర దుకాణాలన్నిటికీ కంట్రోలు ధరకు బియ్యం సప్లయి చేయాలని శ్రీ గుప్త కూడా చారు. అలాచేస్తే వినియోగదారులకు ఇబ్బంది వుండదని పేర్కొన్నారు.

ప్రస్తుతానికి ప్రభుత్వం ప్రతి మనిషికవారీ వార్డులోను కంట్రోలు ధరకు బియ్యం విక్రయించడానికి రెండు లోక డిపోలను మంజూరు చేసింది. వాటిలో కొన్ని ఇంకా తెరవలసి వున్నవి. తాజా ఏర్పాట్లవల్ల వినియోగదారుల ఇబ్బందులు తీరలేదు.

ఆహార శాఖను తాను తీసుకొనడం యుక్తంకాదని ముఖ్యమంత్రి ప్రతినిధి వర్గం వారికి చెప్పినట్టు తెలుస్తున్నది. ప్రస్తుత ఏర్పాట్లు తృప్తికరంగా వుండగలవని ఆయన భావిస్తున్నట్టు తెలిసింది. అయితే ఈ విషయం అవసరమయితే ముందుగా పరిశీలించగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

దుకాణాల ముందు ధరల జాబితాను ప్రదర్శించనందుకు రక్షణ నిబంధనల కింద వర్తకులను అరెస్టుచేసినట్టు గ్యాలియర్ వార్త, సెప్టెంబర్ మూడవ తేదీన పన్నెండు మంది వర్తకులను అరెస్టుచేసినట్టు గ్వాలియర్ వార్త

అలీన రాజ్యాల శిఖరాగ్ర సభ

అత్యంత ప్రధానమైనదికాగలదని ప్రధాని శాస్త్రి ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—కయిరోలో జరగనున్న అలీనరాజ్యాల సభ అత్యంత ప్రధానమైనది కాగలదని ప్రధాని శాస్త్రి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఉద్ఘాటించారు.

ఆ మహాసభ జయప్రదం కాదడానికి ఇండియా తోడ్పడగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

అక్టోబర్ రెండవ తేదీన శ్రీ శాస్త్రి కయిరో పయనం

ఆరవ తేదీన ప్రభుత్వం ఆహ్వానంపై మహాసభ జరగనున్నది. మూడు రోజుల పాటు జరుగుతుంది - అక్టోబర్ రెండవ తేదీన లాల్ కయిరో వెళ్ళగలనని శ్రీ శాస్త్రి చెప్పారు.

అరబ్ దేశాలు సమైక్యంగా వుండడం, కొత్తగా ఎక్కువ ఆఫ్రికన్ రాజ్యాలు స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించడం వల్ల దాని ప్రాముఖ్యత పెరిగినదని ఆయన అన్నారు.

సర్దార్ స్వర్ణసింగ్ విదేశాల పర్యటన

విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఇప్పటికే నేపాల్, అఫ్ఘనిస్తాన్, బర్మా దేశాలు పర్యటించారని, సింహళం వెళ్ళబోతున్నారని ఆయన అన్నారు. కొంతమంది ఉద్యోగులు ఇతర దేశాలు కూడా సందర్శించగలరని శ్రీ శాస్త్రి అన్నారు. తన అభిప్రాయాలతో ఏకీభవించే దేశాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొనడం ఇండియాకు సహాయకారి కాగలదని కూడా ప్రధాని అన్నారు.

పాకిస్తాన్‌లో సంబంధాలు

పాకిస్తాన్‌తో సంబంధాలను గురించి మాట్లాడుతూ, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిర్మాణాత్మక వైఖరిని అవలంబిస్తుండగా, విదేశాంగ మంత్రి భుట్టో అందుకు విరుద్ధంగా మాట్లాడుతూ ఆశ్చర్యకరంగా వున్నారని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో శాంతియుతమైన, మైత్రీపూర్వక సంబంధాలు పెట్టుకొనదలచినన్నాళ్ళే ఇండియా లక్ష్యమని శ్రీ శాస్త్రి ఉనరుద్ఘాటించారు.

ఈనెల మూడవ వారంలో ఉభయ దేశాల హోంమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని ఆయన చెప్పారు. ఆ తర్వాత ప్రెసిడెంట్ అయూబ్‌ను ఎప్పుడు ఇండియా ఆహ్వానించాలన్న విషయమై ఒక నిర్ణయం జరగ గలదని కూడా శ్రీ శాస్త్రి వివరించారు.

షేక్ అబ్దుల్లాతో తాను లోగడనిర్మాణాత్మకమైన లేదా నిర్దుష్టమైన అంశాలను గురించి చర్చించలేదని ప్రధాని అన్నారు. ఇండియా, పాకిస్తాన్‌లతో మత సామరస్యం నెలకొనాలని, అవి రెండు దేశాల మధ్య సత్సంబంధాలకు తోడ్పడగలదన్న అభిప్రాయాన్ని ఆ జ్ఞాపకాలు వెలిబుచ్చారని శ్రీ శాస్త్రి చెప్పారు.

జాతీయ, అంతర్జాతీయరంగాలలో దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గురించి శ్రీ శాస్త్రి ప్రసంగించారు.

భారత-చైనా సరిహద్దు వివాదం

చైనాతో సంభాషణలు జరిపే విషయంలో ప్రభుత్వ వైఖరిలో ఎట్టి మార్పు లేదని శ్రీ శాస్త్రి చెప్పారు. లడఖ్‌లో చైనా తన వీధి గస్తీ కేంద్రాలను ఉపసంహరించుకొన్న పక్షంలో ఇండియా వైఖరిని గురించి తెలియచేయవలసిందిగా కోరుతూ సింహళం ప్రధాని కొంతకాలం క్రితం ఒక లేఖ వ్రాశారని ఆయన అన్నారు.

చైనా తన గస్తీ కేంద్రాలను ఉపసంహరించుకొన్న పక్షంలో కొలంబో ప్రతిపాదన ప్రాలివదికపై సంభాషణలు జరిపే విషయాన్ని గురించి దాను పరిశీలించగలమని సమాధానం పంపామని ప్రధాని అన్నారు. ఈ సమాధానానికి చెంపనే ఆవాను వస్తుందని తాము ఆశించలేదని ఆయన అన్నారు.

లడఖ్‌లో చైనా గస్తీ కేంద్రాల ఉపసంహరణ విషయంలో ఇండియా వైఖరిని చైనా ఖండించినట్టు కానవస్తున్నదని ఆయన అన్నారు.

అంతర్రాష్ట్ర సమస్యలలో గొంతా పార్లమెంటు ఎన్నికపై ఎలక్షన్ ట్రిబ్యునల్ తీర్పును గురించి ప్రస్తావించారు.

ప్రతిపక్షాలు ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానాన్ని గురించి కూడా శ్రీ శాస్త్రి ప్రస్తావించారు. ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు సభ్యులు ఉద్రేకానికి లోనుగాకుండా హుందాతో వ్యవహరించాలని ఆయన అన్నారు.

నాగభూమిలో శాంతి స్థాపన

నాగభూమిలో శాంతి స్థాపన సాధ్యమన్న ఆశాభావాన్ని వెలిబుచ్చుతూ రాష్ట్రంలో పరిస్థితి చేరుకు వారితో శాంతి సంభాషణలను జరపగలమని ఆయన స్పష్టంచేశారు.

సెలెబస్ ప్రాంతంలో బ్రిటిష్ ఏజెంట్ల అరెస్టు

జకార్తా, సెప్టెంబర్ 7—

ఉత్తర, మధ్య సెలెబస్ సైనికదళాల బ్రిగేడియర్ జనరల్ సుపందార్ ప్రకాస్‌దార్తో ఇటీవల ఈ ప్రాంతంలో పెక్కు మంది బ్రిటిష్ ఏజెంట్లను అరెస్టు చేసినామని చెప్పినట్టు మొన్న అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

మధ్య సెలెబస్‌లోని పసాంగ్‌కాలు గ్రామంలో బ్రిటిష్ ఏజెంట్ల నుంచి దాదాపు 690 తుపాకులను, 31 బస్తాల ఆయుధ సామగ్రిని, పెక్కు అధికార పత్రాలను స్వాధీనం చేసికొన్నట్టు కూడా ఆయన తెలియజేశారు.

పార్లమెంటు సమావేశ కార్యక్రమం

17 కొత్త బిల్లులను ప్రతిపాదించే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—నాలుగు వారాలపాటు జరిగే పార్లమెంటు వర్షాకాల సమావేశం రేపటినుంచి ఇక్కడ ప్రారంభమవుత

వర్గీకృత ప్రకటనలు

కావలెను

సెకండ్ హ్యాండ్ తుపాకులు, రివాల్వర్లు రైఫిళ్ళు వగైరా కావలెను. వివరములతో ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి.

కె. వి. రాఘవరావు & బ్రదర్స్,
తుపాకులు, తూటాలు వ్యాపారము
మెయిన్‌బజారు - ఏలూరు - ఆంధ్ర.

టెండరు నోటీసు

అంగలూరు పంచాయతీ

కృష్ణా జిల్లా అంగలూరు పంచాయతీలో మొత్తము 3 రోడ్లకు క్వారీ రబ్బిష్ వేయుటకు గాను టెండర్లు 17-9-64 తేదీ గురువారం సాయంత్రం 4 గంటల వరకు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గారిచే తీసికొనబడి వెంటనే పరిష్కరించబడును. ఎస్టిమేటులో 5% డిపాజిట్టు చెల్లించి టెండరు దాఖలు చేయవలయును పనులు యావత్తు 31-10-64 లోగా పూర్తిచేయవలయును. 1 అడుగు దయామీటరు గల నిమెంటు కాంక్రీటు తూములు సప్లయి చేయుటకు కూడా టెండర్లు తీసికొనబడును.

పని వివరము : అంగలూరు గ్రామములో మొత్తము 3 రోడ్లకు గుణదల క్వారీ రబ్బిష్ వేయుటకు ఎస్టిమేట్ల విలువ రు. 2,600/-

డిపాజిట్టు : రు. 130/-

పని వివరము : 1 అడుగు దయామీటరు గల కాంక్రీటు నిమెంటు తూములు సప్లయి చేయుటకు F.O.R. అంగలూరు. (అప్రూవుడు కంపెనీలు)

డిపాజిట్టు రు. 50/-

బి. సత్యనారాయణరావు,
5-9-1964. స్పెషల్ ఆఫీసర్.

టెండరు నోటీసు

బొబ్బిలి మునిసిపాలిటీ

ఈ దిగువ సుదహరించిన కాకీ గుడ్డ, జాకెట్టు గుడ్డ మరియు రంగు చీరెలు సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు 16-9-64 తేదీ మధ్యాహ్నం 4 గంటల వరకు మునిసిపల్ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ అథారిటీవారికి దాఖలు చేసుకొనవచ్చును. టెండరుతోపాటు రు. 25/- లు చొప్పున చెల్లించిన రసీదు జత పర్చవలెను.

బిస్నీ కాకీ మేటీ సుమారు 430 మీటర్లు
బిస్నీ కాకీ డ్రిల్లు 325 ,,
జాకెట్టు గుడ్డ 45 ,,
రంగు చీరలు, 49 నెం॥ 7 గజములు 48 చీరలు.

(సం) కె. ఆంజనేయులు,
2-9-64. కమిషనర్.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ విశాఖపట్నం Estates Abolition Tribunal Court లో
T. O. P. 94/64

పిటిషనరు : యనమండ్ర సుబ్రహ్మణ్యం.
రెస్పాండెంట్లు : వేపా అచ్యుతరామయ్య వగైరాలు.

చోడవరం తాలూకా భాగవతుల అగ్రహారం తాలూకు Rent Reduction Statement ప్రకారం పిటిషనరు కూడా యినాందార్లలో వకరై యున్నందున యినాందార్లకుచెందే నిమిత్తంపై కోర్టులో deposit కాబడి నిలువయున్న పైకం రు 8428-00 లలోను తన తాలూకు వాటా నిర్దిష్ట పరుపించి తనకు యిప్పించమని కోరుతూ పిటిషనరు పిటిషను దాఖలు చేసినాడుగాన అందుకు సదరు అగ్రహారం తాలూకు యినాందార్లు ఎవరయినా తమకు ఆక్షేపణ లున్నయెడల 10-9-64 తేదీ పగలు 11 గంటలకు పైకోర్టులో హాజరయి తెలియజేసుకోవలెను, లేని యెడల అట్టి వారి వల్లోపమందు సదరు పిటిషను విచారించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

విశాఖపట్టణం, 28-8-1964. } ఇట్లు, J. NOOKARAJU.
Advocate for the Petitioner.

ప్రకటన

మహారాజశ్రీ విశాఖపట్నం యస్టేట్స్ యెబాలిషను ట్రిబ్యునలు కోర్టు పయిలు.
T. O. P. 99/1964

పిటిషనరు : శ్రీ పూసపాటి విశ్వేశ్వర గజపతి రాజుగారు.

రెస్పాండెంటు : The State of Andhra Pradesh Represented by the Collector, Visakhapatnam.

విశాఖపట్నం జిల్లా మలిచెర్ల యెస్టేటు తాలూకు అడ్వాన్సు కాంపెన్సేషను మొత్తము రు. 2000-00 లు యిప్పించమని పిటిషనరు వయి నెంబరుగల పిటిషను దాఖలు చేసుకోవడమైనది. గనుక సదరు మొత్తము పిటిషనరుకు యెందులకు యిచ్చివేయకూడదో తగిన కారణములు రెస్పాండెంటు గాని మరి యెవ్వరు గాని వయి కోర్టువారి యెదుట తే 8-9-1964 దీని పగలు 11 గంటలకు హాజరయి మనవి చేసుకోవలసినదని యిందుమూలముగా ప్రచురణ చేయడమైనది.

దేవులపల్లి గణపతి,
పిటిషనరు తరఫు అడ్వకేటు.

పదివేల మందికి ఉపకార వేతనాలు

అర్హులైనవారికి ఈ యేడాదిలో నేమంజూరు చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

నిజామాబాద్‌లో ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

నిజామాబాద్, సెప్టెంబర్ 7—

అర్హులైన విద్యార్థులకు ఈ యేడాదిలో రెండు లక్షల రూపాయల విలువగల పది వేల స్కాలర్‌షిప్పులను బహూకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలియజేశారు.

ఆర్థిక, పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి కిందటి వారంలో నిజామాబాద్‌లో పాలిటెక్నిక్ స్కూల్ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ హెచ్చు మంది సాంకేతిక శిక్షణ పొందవలసిన అవసరాన్ని స్పష్టం చేశారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు వచ్చినప్పుడు, నల్లగొండ ప్రణాళికలో హెచ్చుగా పరిశ్రమలను నెలకొల్పినప్పుడు సాంకేతికనిబ్బంది హెచ్చుసంఖ్యలో అవసరం కాగలదని ఆయన అన్నారు.

ప్రయివేట్ మేనేజిమెంట్ కిందవున్న విద్యా సంస్థలు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నవని ఆయన తెలిపారు.

అర్హులైన విద్యార్థులకు ఈ సంవత్సరం రెండు లక్షల రూపాయల విలువగల పది వేల స్కాలర్‌షిప్పులను బహూకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

సహకార యాజమాన్యానగాని, ప్రభుత్వ యాజమాన్యానగాని వున్న సంస్థలు సక్రమంగా పనిచేయని పక్షంలో ప్రజలు వాటిలో విశ్వాసాన్ని కోల్పోగలరని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని ఆయన అన్నారు.

ప్రాజెక్టులను మరింత చౌకగా నిర్మించడానికి అవసరించదగు విధానాల గురించి పరిశోధన జరపాలని పబ్లిక్ వర్క్స్‌శాఖ వారికి ఆయన సూచించారు.

కలెక్టర్ శ్రీ బి. ఎస్. రాములు తన అధ్యక్షోపన్యాసంలో కామారెడ్డి అర్బన్, సైన్స్ కాలేజిని సత్వరమే మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి కృతజ్ఞత తెలిపారు.

కలరా వ్యాధిని అరికట్టడంలో స్థానిక సంస్థలు నిర్వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

ప్రారంభంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ కొలాలరావు ఆర్థిక మంత్రికి స్వాగతం చెబుతూ, అడిటోరియం, క్వార్టర్లు నిర్మించడానికి నిధులను మంజూరు చేయాలని కోరారు.

పశ్చిమ గోదావరిలో కలరా ప్రాంతాలు

ప్రజారోగ్యశాఖాధికారి తనిఖీ

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 7—ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (హైదరాబాద్) డాక్టర్ ఎల్. చంద్రశేఖర్ ఇటీవల తాడేపల్లిగూడెం, కొవ్వూరు, తణుకు, నర్సాపురం, భీమవరం, ఏలూరుతాలూకాలలో కలరావ్యాధి సోకిన ప్రాంతాలను తనిఖీ చేశారు.

తాడేపల్లిగూడెంలో గత నాలుగవతేదీన కలరా కేసులు ఏమీలేవు, మొత్తం 20 మంది వ్యాధిమూలంగా మరణించారు. కలరా నిరోధక చర్యలు తగ్గుముఖం పట్టింది. కలరా నిరోధక చర్యలు మరికొంతకాలం కొనసాగించ గలరని తెలుస్తున్నది.

ఈ తాలూకాలోని అడగొలను, మీన పిల్లూరు, వల్లూరు, నల్లజర్ల గ్రామాలలో గత కొద్ది రోజులలోను కలరావ్యాధి మూలంగా తొమ్మిదిమంది మరణించినట్టు తెలియవచ్చింది.

తాడేపల్లిగూడెం పట్టణంలో కలరా వ్యాధి నిరోధానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, మునిసిపల్ ప్రజారోగ్య సిబ్బంది తీవ్ర కృషి చేశారు.

గిరిజనులకు బట్టల పంపిణీ

తాడేపల్లిగూడెం తాలూకాలోని గిరిజనులకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ రామతూపాల్ గత మూడవ తేదీన బట్టలు పంపిణీ చేశారు. సాంఘిక సంక్షేమాధికారి శ్రీ టి. వి. సుబ్బారావు ప్రభృతులు ఈ సందర్భంలో ప్రసంగించారు.

అక్కుళ్ళు నిల్వలు

రానున్న గడ్డు కాలంలో జిల్లాలోని వివిధ యోగదారుల అవసరాలకు సమృద్ధిగా అక్కుళ్ళు బియ్యారి లభించగలవని తెలుస్తున్నది. రైస్ మిల్లర్లు తాము ఎగుమతి చేసే ఇతర రకాల బియ్యం మేరకు ప్రభుత్వానికి అక్కుళ్ళు బియ్యం సప్లయి చేస్తున్నారు.

హైదరాబాద్‌కు 28 వేల బస్తాల బియ్యం సప్లయి చేయడానికి రైల్వే వ్యాగన్లు కోసం ఎదురు చూస్తున్నారు. సెంట్రల్ వేర్‌హౌస్ నుంచి 12 వేల బస్తాల అక్కుళ్ళు, 12 వేల బస్తాల సన్న కృష్ణకాటుకలు, రైసు మిల్లర్ల నుంచి తీసుకొన్న కొంత అక్కుళ్ళు నిల్వలను హైదరాబాద్ సంపుతారని అధికార వర్గాలవారు వెల్లడించారు.

సేలం పర్తకులు ధాన్యా, కిచిడీ ధాన్యం బస్తా 36 రూపాయల 50 పైసల చొప్పున కొనుగోలు చేశారు.

విశాఖపట్నంలో బర్మా భారతీయులు

వివిధ రూపాలలో వారికి ఉపాధి కల్పన

విశాఖపట్టణం, సెప్టెంబర్ 7 — ఇంతవరకు బర్మానుంచి ఇక్కడకు వచ్చిన భారతీయులలో 1440 మంది ఇంకా ఇక్కడ శిబిరంలోనే వున్నారు. ఇప్పటికి రెండు జట్టులలో వచ్చిన సంఖ్య 2706. వీరిలో మిగిలిన వారు ఇతర ప్రాంతాలకు వుద్యోగాలు, తదితరాలకు తరలివెళ్ళారు.

వని చేయడానికి ఇష్టపడే వారికి పునరావాసాధికారులు ఉద్యోగోపాధులు కల్పిస్తున్నారు. ఇటీవల పదిమందిని రేవులో గాంగ్‌మెన్‌గా తీసుకొన్నారు. మరి అరుగురు స్త్రీలకు వృత్తి విద్యలలో శిక్షణ నివ్వడానికి పెల్టర్ హోమ్‌కు పంపారు.

ఉద్యోగాలు పొందినవారు నివాసం నివయమై అభ్యర్థించగా జిల్లాకలెక్టర్ శ్రీ విద్యాసాగర్, వారికి గృహ నిర్మాణం నిమిత్తం 500 రూపాయలు అప్పుగా ఇచ్చే ప్రతిపాదన పరిశీలిస్తున్నారు. ప్రభుత్వం కేటాయించే స్థలంలో వారు ఈ సొమ్ముతో తమ ఇండ్లను కట్టుకొంటారు.

చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే వారి విషయంలో ఋణాలు మంజూరు చేయడానికి కొన్ని నిబంధనలను రూపొందించారు. ఒక్కొక్కవ్యక్తి రెండు వేల రూపాయలకు మించకుండా ఋణాలకి దరఖాస్తు చేయవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లను నియమించారు.

1300 మందికి పైగా మూడవజట్టు తొమ్మిదవ తేదీనాటికి ఇక్కడకు రానున్న సందర్భంలో అధికారులు ఆదనపు వసతి సౌకర్యం కోసం అన్వేషిస్తున్నారు. వీరిలో దాదాపు నూటికి 40 మంది నిర్ణీతమైన గమ్యం లేని వారు. నిరాధారులు.

జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి లీలా విద్యాసాగర్ అధ్యక్షతనుగల మహిళా సంఘం మొదలుపెట్టిన నడిమనిది వసూళ్ళు సుమారు 1,400 రూపాయలకు చేరింది.

కాందిశీకులలో కొందరు ఉత్సాహవంతులైన యువకులు భారత సైన్యంలో చేరాలనే ఆకాంక్ష కలిగివున్నప్పటికి, రిక్రూటింగ్ ఆఫీసర్ ఇంటర్వ్యూచేయగా అందుకు అనర్హులయ్యారు.

కలెక్టర్ ప్రభుత్వానికి ఒకలేఖ పంపుతూ, ఈ బర్మా భారతీయులలో కొందరైనా సైన్యంలో చేరడానికి అర్హతను పొందవలెనంటే రిక్రూటింగ్ రూల్స్‌ను కొంతమేరకు సడలించాలని సూచించారు.

నర్సీపట్నం మోటార్ రవాణా కార్మిక సంఘం

నర్సీపట్నం, సెప్టెంబర్ 7—విశాఖ జిల్లా నర్సీపట్నం మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ శ్రీ ఆర్. ఎస్. ఆర్. ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది.

క్రేడ్ యూనియన్ ఉద్యమం గురించి శ్రీ ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు వివరించారు. 64 65 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు (శ్రీయుతులు ఆర్. ఎస్. ఆర్ ప్రసాదరావు (అధ్యక్షుడు) టి. సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు) ఎస్. ఎ. ఆర్, పాత్రుడు (ప్రధాన కార్యదర్శి) వి. రామభద్రరాజు, జి. గవర్రాజు (సంయుక్త కార్యదర్శులు) ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు (కార్యాలయ కార్యదర్శి) బి. వెంటేశ్వరావు (కోశాధికారి) శ్రీ ఎస్. ఎ. ఆర్. పాత్రుడు వందన సమర్పణ చేశారు.

డాక్టర్ రాజారావు ప్రథమ వర్ధంతి సభ

విజయవాడ, సెప్టెంబర్ 7—పట్టణంలోని వివిధ సంస్థలు, నాటక సమాజాలవారు ఈ నెల 8 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు శ్రీ వెలిదండ్ల హనుమంతరావు గ్రంథాలయ ఆవరణలో ప్రసిద్ధ నాటక ప్రయోక్త, నటుడు డాక్టర్ రాజారావు వర్ధంతి జరుపుతారు.

ఈ వర్ధంతి సభకు నాటక విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాసచక్రవర్తి అధ్యక్షత వహించారు. పట్టణంలోని సంస్కృతి వేత్తలు, కళాకారులు ఉపన్యసిస్తారు.

సభానంతరం. గ్రంథాలయం వైజ్ఞానిక శాఖ ఆంధ్ర అర్టు థియేటర్ "ఒరు పితా" నాటకాన్ని ప్రదర్శిస్తారు.



నరసాపురం రైస్ మిల్లర్స్, రైస్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పశ్చిమ గోదావరిలో రోడ్ల మరమ్మతులు

జిల్లా పరిషత్‌చే ఐదు లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, సెప్టెంబర్ 7—

పశ్చిమ గోదావరి జిల్లాలో మాజీ-జిల్లాబోర్డు రోడ్ల నిర్వహణకు పరిషత్ ఏడవ స్థాయీ సంఘం అయిదు లక్షల రూపాయలు మంజూరు చేసింది.

జిల్లా పరిషత్ ఏడవ స్థాయీ సంఘ సమావేశం ఇటీవల కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి ఈ మొత్తాన్ని మంజూరు చేశారు. మాజీ-జిల్లాబోర్డు రోడ్లు జిల్లా పరిషత్ ఆజమాయిషీ కింద వున్నాయి.

మంచినీటి సప్లయి పథకాలు అమలు చేసుకోవడానికై గణవివరం సమితికి 70వేలు, భీమడోలు సమితికి అయిదు వేల రూపాయలు గ్రాంటుల రూపంలో ఇవ్వడానికి సమ్మతించారు.

47,517 రూపాయల వ్యయంతో జిన్నూరులోని పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూల్ భవన నిర్మాణం పూర్తి నిమిత్తం ఆమోదించారు. భీమడోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం అభివృద్ధి, మరమ్మతులకు 20 వేల రూపాయలు మంజూరు చేశారు.

జిల్లా పరిషత్ ప్రాపర్టీ ఫండ్‌నుంచి 1976-5 సంవత్సర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ఆమోదించారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ముడుగు కాల్వల నిర్మాణానికి వది వేల రూపాయలు మంజూరు చేశారు.

ఆయా పథకాలు, కార్య కలాపాలను గురించి వివరాలు యివ్వవలసిందిగా జిల్లా మహిళా సంక్షేమాధికారిని ఆదేశించారు.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ కార్యదర్శి, పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా పౌరసంబంధాల అధికారి ప్రభృతులు హాజరయ్యారు.

హైదరాబాద్‌కు బియ్యం సప్లయి

18 వ్యాగన్ల అక్కుళ్ళు బియ్యం, రెండు వ్యాగన్ల బంగారు తీగలు బియ్యంతో ఒక ప్రత్యేక రైలు గత రెండవతేదీన హైదరాబాద్ కు బయలుదేరినట్టు కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరామ్ ఇక్కడ తెలియజేశారు. బంగారు తీగలు బియ్యం తీసుకొని ఈ జిల్లా నుంచి మరి రెండు ప్రత్యేక రైళ్ళు హైదరాబాద్ వెళ్ళనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు.

విజయవాడ సత్యకళానికేతన్ వార్షికోత్సవం

సినీనటుడు శ్రీ నాగయ్య, డాక్టర్ కొర్రపాటిగార్లకు సన్మానం

విజయవాడ సెప్టెంబర్ 7—సుప్రసిద్ధ సినీనటుడు శ్రీ చిత్తూరు వి. నాగయ్య, ప్రఖ్యాత నాటక రచయిత డాక్టర్ కొర్రపాటి గంగాధరరావుగార్లను స్థానిక సత్యకళానికేతన్ వారు, నికేతన్ ద్వితీయ వార్షికోత్సవసభలో నిన్న ఇక్కడ ఘనంగా సన్మానించారు. రామమోహన్ లైబ్రరీ హాలులో జరిగిన ఉత్సవానికి విజయవాడ నాటక విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస చక్రవర్తి అధ్యక్షత వహించారు. నికేతన్ అధ్యక్షుడు శ్రీ వి.ఎస్. శాస్త్రి స్వాగతం చెప్పారు.

సభాధ్యక్షుడు శ్రీ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ అనతి కాలంలో నికేతన్ సాధించిన అపూర్వ విజయాలకు హర్షం వెలిబుచ్చారు. శ్రీ వి. ఎస్. శాస్త్రి నికేతన్ లక్ష్యాలను వివరించారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనములు యివ్వడం తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు.

సినీనటుడు శ్రీ నాగయ్య నికేతన్ తరపున పేద విద్యార్థులు అడుగుకరికి వెయ్యి రూపాయల మేరకు ఉపకారవేతనాలు బహూకరించారు. నికేతన్ ఉదార పైఖరిని నాగయ్య శ్లాఘించారు. కార్యదర్శి శ్రీ బి. వి. రమణమూర్తి నివేదికను, ప్రముఖుల వద్దనుంచి వచ్చిన సందేశాలు చదివారు.

నికేతన్ వారు ఈ సందర్భంలో ప్రచురించిన ప్రత్యేక సంచికను శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి ఆవిష్కరించారు. అనంతరం శ్రీ చిత్తూరు వి. నాగయ్య, డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు గార్లకు సన్మానం జరిగింది. నికేతన్ తరపున సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ నాగయ్య నటనా వైదగ్ధ్యాన్ని, డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు రచనా పాటవాన్ని ప్రశంసిస్తూ శ్రీయుతులు జమ్మలమడక మాధవరామశర్మ, సి. నారాయణరెడ్డి

(మిగతా 8 వ కాలంలో)

"భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ సంఘం రద్దుచేయాలి"

శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7 — భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ సంఘాన్ని రద్దుచేసి పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఒక స్పెషల్ ఆఫీసరుకు అప్పగించాలని శాసన సభలో నేషనల్ డెమోక్రాట్స్ వర్గం నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మొన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించారు. దేవాలయ పునరుద్ధరణలో ఆగమాశాస్త్రాన్ని సముచితంగా వ్యాఖ్యానించగలవారు స్పెషల్ ఆఫీసర్‌కు లోపించాలని శ్రీ విశ్వనాథం సూచించారు.

కంచికామకోటి పీఠాధిపతి శంకరాచార్యుల సలహాకు కట్టుబడివుండ నక్కరలేదని పునరుద్ధరణ సంఘం నిశ్చయించినదని వచ్చిన వార్తపై శ్రీ విశ్వనాథం మొన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటనచేస్తూ శ్రీ శంకరాచార్యులు ఇచ్చిన సలహాను ప్రభుత్వం ఆమోదించగా పునరుద్ధరణ సంఘం కట్టుబడినందుకు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

పునరుద్ధరణ సంఘం ప్రభుత్వ ఉపేక్షభావాన్ని అదునుగా తీసుకొంటున్నట్టు కనిపిస్తున్నదని, కావున ప్రభుత్వం కనీసం ఇప్పుడైనా పునరుద్ధరణ సంఘాన్ని రద్దుచేసి, ఆ కార్యక్రమాన్ని ఒక స్పెషల్ ఆఫీసర్‌కు అప్పగించాలని శ్రీ విశ్వనాథం సూచించారు.

తమ్మిలేరు వరద నిరోధక సంఘం సమావేశం

తమ్మిలేరు వరద నిరోధకసంఘం సమావేశం గత రెండవ తేదీన ఇక్కడ కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరామ్ అధ్యక్షతన జరిగింది. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వెంకట్రామరెడ్డి, డివిజినల్ కంట్రోలర్ శ్రీ ఎం. పి. అనంత, విజయవాడ, ధవళేశ్వరం సూపరింటెండింగ్ ఇంజనీర్లు ప్రభృతులు సమావేశానికి హాజరయ్యారు.

వట్టిణానికి వరద ప్రమాదం రొచిగిందదానికి తీసుకోతగు చర్యల గురించి చర్చించారు. నది గట్టుకు ప్రమాదం సంభవించగల ప్రాంతాలను తనిఖీ చేయడానికి నిర్ణయించారు.

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబర్ 9

(శక 1886 భాద్రపద 18)

విజయవాడ

(357.1 మీ 840 కి లో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 చదువరంగం, 7-30 గజేంద్ర స్తుతి, 8-00 ఆంగ్లంలో వార్తలు, 8-10 లలిత సంగీతం (హైదరాబాద్ నుంచి రిలే), మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం-"సిద్ధి వినాయకా" - రూపకం, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుంచి రిలే), 1-30 గానసుధ, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం - చెప్పుకోతగ్గ వార్తలు 7-30 ఫిల్మ్ సంగీతం, 8-00 నాటక (హైదరాబాద్ నుంచి రిలే), 8-30 రాగరసం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-25 విరామ సంగీతం, 9-45 లలిత సంగీతం; కె. ఎస్. వీరరాఘవన్, 10-00 ఎ. వెంకయ్య: నాదస్వరం. 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

(405.4 మీ 740 కి లో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి: కిరాతార్జునీయం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంకీర్తనం, 7-30 కమలా రాఘవన్, 7-45 పై. సత్యనారాయణ, 8-00 ఆంగ్లంలో వార్తలు, 8-15 బృంద గానం మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే), 1-00 మహిళా సమాజం. 1-30 కె. ఆర్. బాదన్: శహనాయ్, భిమ్లిల్లాఖాన్: శహనాయ్, 1-50 తెలుగులో వార్తలు, 2-20 శాస్త్రీయ సంగీత్, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30 చిత్ర కదంబం, 8-30 బ్రహ్మచర్యం-నాటిక, 8-30 పై. సత్యనారాయణ: సితార్, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-15 పై. సత్యనారాయణ్: సితార్, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(39.42 మీ 3355 కి లో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 1-30 వీణ: నిలయ విద్వాంసుడు. సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 9-30 హైదరాబాద్ బి వలె, 9-45 పి. చెల్లప్ప, 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ (720 కి లో సై)

ఉ॥ 6-45 మంగళగానం, 8-00 మధుర గీతం, 8-15 మధురమణి అయ్యర్ ఎ. గోవిందస్వామి నాయకర్: వయొలిన్, మదురై ఎ. కిట్టన్: మృదంగం, అలంగుడి కె. రామచంద్రన్: ఘటం, మ॥ 1-30 గాయకుంజరి, 1-50 గీతమంజరి, సా॥ 8-00 ఎస్. కల్యాణరామన్, 8-30 శ్యామలా చాలా కృష్ణన్, 9-00 ఎమ్. ఎస్, సుబ్బులక్ష్మి. వి. వి సుబ్రహ్మణ్యం: వయొలిన్, పాల్ఘాట్ కె. కుంజుమణి: మృదంగం. ఉమయాల్పురం కోదండరామయ్యర్: ఘటం. 10-30 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3 మీ 1420 కి లో సై)

ఉ॥ 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-46 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు 7-15 వాద్యగోష్ఠి, 7-30 ఎ కె. సి. నటరాజన్; క్లారినెట్, 8-00 ఆంగ్లంలో వార్తలు. 8-15 మద్రాస్ ఎ వలె. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం, 1-00 కదంబం, 1-15 వేణువు; క్లారినెట్, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 గీతమంజరి. 1-50 తెలుగు వార్తలు, సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-50 కదంబం. 7-00 తెలుగులో వార్తలు, 7-15 చిత్రగానం. 7-30 అసియా యువజనోత్సవ వివరణ. కె. సత్యనారాయణ ప్రసంగం, 7-55 శ్రోతల పరిచయం - ఉత్తరాలకు జవాబులు. 8-00 బ్రహ్మచర్యం-నాటిక-రచన: ఎమ్. వి. కృష్ణశర్మ. 8-30 మద్రాస్ ఎ వలె, 8-50 నేడు పార్లమెంటులో, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-45 పాశ్చాత్య సంగీతం, 10-35 జన గణ మన, ప్రసార సమాప్తి.

ఆస్ట్రేలియా హైకమిషనర్ కాకినాడ రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, సెప్టెంబర్ 7—ఇండియాలో ఆస్ట్రేలియా హైకమిషనర్ శ్రీ జేమ్స్ ప్లిమ్‌సాల్ శ్రీ అండర్‌సన్‌తో కలసి గత రెండవ తేదీన ఇక్కడకు వచ్చారు. కలెక్టర్ డాక్టర్ రామ్ శెట్టేపా, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. కె. రెడ్డి, కాకిన సభ్యుడు శ్రీ దంటు వాసుదేవరావు, ఎన్. సి. సి స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్ కమాండర్ ఆర్. ఎన్. మెహతా రాష్ట్ర పోర్టు ఆఫీసర్ శ్రీ ఎల్. టి. డెట్టి, మునిసిపల్ చైర్మన్ శ్రీ సుందర అప్పారావు ప్రభృతులు శ్రీ ప్లిమ్‌సాల్‌కు స్వాగతమిచ్చారు.

శ్రీ ప్లిమ్‌సాల్ ఇక్కడ పోర్టుట్రస్టింగ్‌యార్డు చూశారు. యార్డు సూపరింటెండెంట్ శ్రీ పి. ఎస్. దేవర పరిధ విభాగాలను గురించి శ్రీ ప్లిమ్‌సాల్‌కు వివరించారు.

మునిసిపల్ కౌన్సిలర్‌గా శ్రీ సత్యనారాయణరావు అర్హుడు

తాను మునిసిపల్ కౌన్సిలర్‌గా అనర్హుడయినట్టు కాకినాడ మునిసిపల్ కమిషనర్ జారీచేసిన నోటీసు చెల్లదని, తాను అర్హుడుగా ప్రకటించవలసిందని కోరుతూ శ్రీ కోటిపల్లి సత్యనారాయణరావు 1920 మునిసిపల్ చట్టం లోని 51 వ సెక్షన్ కింద రాజమండ్రి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. జిల్లా జడ్జి శ్రీ వి. ఎస్. రామమోహనరావు పిటిషన్ విచారించి శ్రీ సత్యనారాయణరావు మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశానికి హాజరయ్యే హక్కుగలదని తీర్పు చెప్పారు. మునిసిపాలిటీ పిటిషన్‌దారు శ్రీ సత్యనారాయణరావుకు ఖర్చులు చెల్లించాలని జడ్జి తీర్పు చెప్పారు. గత డిసెంబర్ 28 వ తేదీన మునిసిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానంపై చర్చించడానికి సర

రక్షణ మంత్రిత్వ శాఖ (డి జి ఐ)

రక్షణ ఉత్పత్తి శాఖ

న్యూఢిల్లీ రక్షణ మంత్రిత్వ శాఖ (డి. జి. ఐ.) రక్షణోత్పత్తి విభాగం ఇన్‌స్పెక్షన్ డైరెక్టర్ (అమ్యునిషన్స్) కింద చీఫ్ ఇన్‌స్పెక్టరేట్/ఢిల్లీ/బొంబాయి/కలకత్తా/పూనా/అంబర్‌నాథ్/హైదరాబాద్/నాగ్పూర్‌లలో గల ఇన్‌స్పెక్టరేట్‌లలో మరియు అమ్యునిషన్ ఈ దిగువ గ్రేడులలో పెక్కు రిజర్వ్‌డ్ మరియు అన్ రిజర్వ్‌డ్ ఉద్యోగాలకు కాళీలు ఏర్పడే అవకాశం కలదు.

(ఎ) ఫోర్‌మన్: జీతం రు. 450-25-575. అర్హతలు: ఎలక్ట్రికల్/మెకానికల్/మెటలర్జికల్ ఇంజనీరింగ్/ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీలలో డిగ్రీ లేదా డిప్లొమా అనుభవంతో ఆ సబ్జక్టులలో డిప్లొమా లేదా సూపర్‌వైజరీ హోదాలో ఫీల్డు వర్క్‌లో 5 ఏండ్ల అనుభవంతో బి. ఎస్ సి.

(బి) అసిస్టెంట్ ఫోర్‌మన్: జీతం రు. 370-20-450-25-500. అర్హతలు: ఎలక్ట్రికల్/మెకానికల్/మెటలర్జికల్ ఇంజనీరింగ్/ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీలలో డిగ్రీ లేదా ఎదాది అనుభవంతో ఈ సబ్జక్టులలో డిప్లొమా లేదా ఫీల్డ్ వర్క్‌లో మూడేండ్ల అనుభవంతో బి. ఎస్ సి.

(సి) ఛార్జ్‌మన్ గ్రేడ్-I. జీతం రు. 335-15-405. అర్హతలు: ఎలక్ట్రికల్/మెకానికల్/మెటలర్జికల్/ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీలలో డిగ్రీ లేదా కొంత అనుభవంతో ఈ సబ్జక్టులలో డిప్లొమా లేదా ఫీల్డ్ వర్క్‌లో రెండేండ్ల అనుభవంతో బి. ఎస్ సి.

(డి) ఛార్జ్‌మన్ గ్రేడ్ II. జీతం రు. 200-10-280-15-380. అర్హతలు: ఎలక్ట్రికల్/మెకానికల్/మెటలర్జికల్/ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీలలో డిగ్రీ లేదా కొంత అనుభవంతో ఈ సబ్జక్టులలో డిప్లొమా లేదా ఫీల్డ్ వర్క్‌లో 2 ఏండ్ల అనుభవంతో బి. ఎస్ సి.

(ఇ) సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్: జీతం రు. 325-15-475-ఇటి-20-575. అర్హతలు: ఎం. ఎస్. సి/బి. ఎస్. సి (ఆనర్స్) (ఒక టెస్టింగ్ లేబరేటరీలో ఏడాది అనుభవంతో కెమిస్ట్రీ ప్రధాన సబ్జక్టుగా 3 ఏండ్ల కోర్సు)

(ఎఫ్) చీఫ్ డ్రాఫ్ట్స్‌మన్. జీతం రు. 450-25-575. అర్హతలు: 3 ఏండ్ల అనుభవంతో మెకానికల్/ఎలక్ట్రికల్/ఇంజనీరింగ్ డిగ్రీ లేదా డిజైన్/డ్రాయింగ్ ఆఫీస్‌లో అయిదేండ్లు అనుభవంతో బి. ఎస్. సి. లేదా డిజైన్/డ్రాయింగ్ ఆఫీసులో 5 ఏండ్ల అనుభవంతో మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిప్లొమా.

(జి) డ్రాఫ్ట్స్‌మన్. గ్రేడ్ 1. జీతం రు. 335-15-425, అర్హతలు: డిజైన్/డ్రాయింగ్ ఆఫీసులో కొంత అనుభవంతో మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా డిజైన్/డ్రాయింగ్ ఆఫీసులో 3 ఏండ్ల అనుభవంతో బి. ఎస్ సి.

(హెచ్) డ్రాఫ్ట్స్‌మన్. గ్రేడ్ II. జీతం రు. 250-10-290-15-380. అర్హతలు: మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా డిజైన్/డ్రాయింగ్ ఆఫీసులో 2 ఏండ్ల అనుభవంతో బి. ఎస్ సి. లేదా డిజైన్/డ్రాయింగ్ ఆఫీసులో 5 ఏండ్ల అనుభవంతో ఎస్. ఎస్. సి.

(ఐ) డ్రాఫ్ట్స్‌మన్. గ్రేడ్ III. జీతం రు. 205-7-240-8-280. అర్హతలు: మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్‌షిప్‌లో డిగ్రీ లేదా డ్రాయింగ్ ఆఫీసులో కొంత అనుభవంతో బి. ఎస్ సి. లేదా ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు మేథమేటిక్స్‌తో ఐ. ఎస్. సి. మరియు 3 ఏండ్ల అనుభవం. డ్రాయింగ్ ఆఫీసులో 4 ఏండ్ల అనుభవంతో మెట్రిక్.

అభ్యర్థులు (ఎ) (ఇ) మరియు (హెచ్) ఉద్యోగాలకు 20 నుంచి 35 ఏండ్లు, (బి) ఉద్యోగానికి 19 నుంచి 35 ఏండ్లు, (సి) (డి) మరియు (ది) ఉద్యోగాలకు 18 నుంచి 35 ఏండ్లు, (ఎఫ్) ఉద్యోగానికి 23 నుంచి 35 ఏండ్లు, మరియు (జి) ఉద్యోగాలకు 21 నుంచి 35 ఏండ్లు. వయోపరిమితి ఎద్దాలలో వుండాలి. షెడ్యూల్డ్ కులాలు/తెగలకు చెందిన అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 5 ఏండ్లు సడలించబడును.

జీతంకాక ఉద్యోగాలకు మామూలు అలవెన్సులు యివ్వబడును.

1. పేరు మరియు చిరునామా 2. దరఖాస్తు చేసిన ఉద్యోగము (లు) 3. జనన తేదీ మరియు స్థలం. 4. జాతీయత. 5. విద్యార్హతలు. 6. ట్రైనింగ్ మరియు అనుభవం. 7. షెడ్యూల్డు కులం/తెగకు చెందినవారా? 8. తాను మొదట ఏ స్టేషన్‌లో నియమించబడడానికి ప్రాముఖ్యమిస్తున్నదీ పేర్కొంటూ సెక్రటేరియట్స్ మరియు సర్దిపికెట్ల అనలుకు నకిళ్ళు జతపరచి, దరఖాస్తులను డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్ (ఆర్మమెంట్స్), టిడి-13, రక్షణ మంత్రిత్వశాఖ (డిజి ఐ) రక్షణ ఉత్పత్తి శాఖ న్యూఢిల్లీవారికి 1964 సెప్టెంబర్ 28 వ తేదీ నాటికి చేరునట్లు పంపాలి.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు యదార్థంగా ప్రయాణం చేసిన తరగతి రాను బోను సింగిల్ ఛార్జీ యివ్వబడును. వారి సాధారణ నివాస స్థలంనుంచి ఇంటర్వ్యూ స్థలంవరకు రాను బోను రెండవ తరగతి (సాధారణ) పరిమితంగా ప్రయాణ ఛార్జీ పొందడానికి అర్హులు. ప్రయాణంచేసే సమయంలో అమలులో వున్న రైల్వే విభజనల కింద కన్సెషన్ రేట్లు రిటర్న్ టికెట్ల సౌకర్యములు లభించినట్లయితే, ఈ సౌకర్యముల ఉపయోగించబడును. ఎన్నిక చేయబడిన అభ్యర్థులు డ్యూటీలో చేరడానికి స్వంత ఖర్చులతో ప్రయాణం చేయాలి. స్థానిక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి/డిజిఇఇటి ద్వారా పంపబడిన అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును.

DA-5(6)/64.

ఆంధ్ర నుంచి బియ్యం రవాణా

మద్రాసు మంత్రి ఆశాభావం

మదురై, సెప్టెంబర్ 7— మద్రాసు ఆహార మంత్రి శ్రీ ఎస్. ఎస్. ఎస్. మన్నాడియార్ విస్తృ సాయం కాలం పత్రికా లేఖరులతో మాట్లాడుతూ, తమ రాష్ట్రానికి 120 టన్నుల బియ్యాన్ని సప్లయి చేయాలని తాను కేంద్ర మంత్రి కిలభోన్ ద్వారా కోరినానని అందులో మదురై, రామనాడు జిల్లాలకు 300 టన్నుల చొప్పున సీలగిరి జిల్లాకు 200 టన్నుల చొప్పున కేటాయించగలమని తెలిపారు.

దక్షిణాదికి ఆంధ్ర బియ్యం రవాణా విషయమై తాను ఆంధ్రప్రదేశ్ ఆహార మంత్రికి లేఖ వ్రాయగలనని, ఆంధ్ర నుంచి బియ్యం స్వేచ్ఛగా రవాణా అయిన పక్షంలో ఆహార సమస్య పరిష్కారానికి దోహద మివ్వగలదని ఆయన అన్నారు.

అవనిగడ్డ మున్సిఫ్ కోర్టు!

శాశ్వతం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7— మండలి వెంకట కృష్ణారావు నాలుగవ ఒక బంధువర్గంవారు నన్ను ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని కృష్ణా జిల్లా అవనిగడ్డలోని జిల్లా మున్సిఫ్‌కోర్టును శాశ్వతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కోర్టు తాలూకాకు మధ్యన వున్నదని, పెక్కు సంవత్సరాలుగా కక్షిదారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతున్నదని వారు తెలియజేశారు.

అవనిగడ్డకూడా ఉపనగరాభివృద్ధి చెందుతున్నదని, పెక్కు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ ఈ కోర్టు తాత్కాలికమైనదిగానే వున్నదని, దాన్ని శాశ్వతం చేయాలని వారు అభ్యర్థించారు.

ఈ రాయబార వర్గంలో స్థానిక న్యాయవాద సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. వీరభద్రరావు, కార్యదర్శి శ్రీ మండవ వెంకటేశ్వరరావు, అవనిగడ్డ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ గద్దె వెంకట సత్యనారాయణ కూడా వున్నారు.

ఈ విషయాన్ని తాను సానుభూతితో పరిశీలించ గలనని ముఖ్యమంత్రి రాయబార వర్గం వారికి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో రాయబార వర్గం వారు న్యాయశాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావుతో కొంతసేపు సంభాషించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మిల్లుకు శంకుస్థాపన చేశారు. మిల్లు అధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావు స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, సంపద మరింతగా సంపదను వృద్ధి చేస్తుందని అన్నారు.

మన రాష్ట్రంలో పెద్దగా పెట్టుబడి పెట్టగల శక్తిస్తోమతులు గలవాడు బహుస్వల్పం వున్నారని, అందుకే ఇద్దరు, లేక మిగ్గురు లని పెద్ద, చిన్న పరిశ్రమలను స్థాపించి పారిశ్రామికాభివృద్ధికి కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అట్టివారికి ప్రభుత్వం తోడ్పాటు ఎల్లప్పుడూ పూర్తిగా వుంటుందని, వారి పెట్టుబడిపై వడ్డీమీద రాబడి లాభం తప్పక వుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రజల మన స్తత్వంలో మౌలికమైన మార్పు అవసరమని. పాత ఆలోచనలను, భావాలను వదలి పనూత్న పథకాలపై దృష్టిని కేంద్రీకరించి రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని ఆయన అన్నారు.

అంటే వ్యవసాయక రంగంలో తక్కువ దృష్టిని కేంద్రీకరించడంకాదని, రాష్ట్ర పారిశ్రామికీకరణంవిషయంలో అధికశ్రద్ధాసక్తులను చూపాలని మాత్రమేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధించారు.

వ్యవసాయం మన ఆర్థికాభివృద్ధికి అంతగా తోడ్పడదని, వ్యవసాయాభివృద్ధితో పాటు పారిశ్రామిక ప్రగతివైపుకూడా దృష్టిని కేంద్రీకరించాలని, ధనాన్ని గుప్తంగా వుంచడంవల్ల ప్రయోజనం శూన్యమని, దానిని పారిశ్రామికీకరణకు వినియోగించి సత్ఫలితాలను పొందాలని అన్నారు.

ముఖ్యమంత్రి మరికొంత ఉద్రేకంతో మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రాలవారు మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడాన్ని గురించి ప్రస్తావించి మన రాష్ట్రంవారు అందుకు పూనుకుంటే ప్రభుత్వం సహాయం తప్పక లభిస్తుందన్నారు.

పరిశ్రమల స్థాపనలో డెల్టా ప్రాంతం మిత్రులు ముందుకు వచ్చినట్లయితే ఇతర రాష్ట్రాలవారికంటె ఎక్కువగానే సహాయం లభిస్తుందని, పరిశ్రమల ద్వారానే రాష్ట్రాభ్యుదయం సాధ్యమని, జీవితంలో అన్ని రంగాలలోను సమధికోత్సాహంతో ముందుకు పోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చేనేత పరిశ్రమను గురించి ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి లోగడ సహకార నూలు మిల్లులకు ఇచ్చిన ప్రాతిపదికపైనే దీనికి సహాయం లభిస్తుందని హామీ యిచ్చారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలకు యిస్తున్న ప్రాతిపదికపై సహకార నూలు మిల్లులకు కూడా ఆర్థిక సహాయం అందజేయాలనే శ్రీ ప్రగడ కోటయ్యగారి సూచనను ప్రస్తావించి, ఈ విషయమై పరిశీలిస్తామని ఆయన అన్నారు.

చేనేత రంగానికి ఆర్థిక సహాయం కేటాయింపుల విషయం ప్రణాళిక సంఘంవారు సానుభూతితో పరిశీలించగలరనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెలిబుచ్చారు. చేనేత సహకార నూలు మిల్లులకు ప్రభుత్వం సహాయం అందజేసే తంతాను పరిశీలించ గలమని ఆయన హామీ నిచ్చారు.

శ్రీయుతులు ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, తోట రామస్వామి (మంత్రులు), ప్రగడ కోటయ్యగారలు కూడా ప్రసంగించారు.

స్వాగతోపన్యాసం

అంతకుముందు మిల్లు అధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావు స్వాగతం చెబుతూ, లైసెన్సుల విషయంలో సహకార నూలు మిల్లులకు ప్రత్యేక సదుపాయాలుండాలన్నారు. పొరుగురాష్ట్రం మద్రాసులో ఇలాటి మిల్లులకు చేస్తున్న విధంగా మన ప్రభుత్వంకూడా ఇలోధిక సహాయం చేయాలని అభ్యర్థించారు.

ఇకముందు నెలకొల్పతలపెట్టిన మిల్లులకు సన్నని నూలు ఉత్పత్తి చేయడం మంచిదని, అందుకు కావలసిన విదేశపు ప్రత్తిని ప్రభుత్వం సహకార మిల్లులకు విరివిగా సరఫరా చేయించాలని శ్రీ రమాకాంతారావు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర ప్రభుత్వం చేనేతవారు ఉపయోగించే నూలుమీద అమ్మకపు పన్ను తొలగించి పెద్ద ఉపకారం చేసిందని, అలాగే నూలుకు ఉపయోగించే ప్రత్తి మీదకూడా తొలగించి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శి కావాలని కోరారు.

నాల్గవ ప్రణాళికలో కనీసం పది కోట్ల రూపాయలు అదనపు ప్రణాళిక రూపొందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పరిశీలక సంఘం వారి నివేదికను సానుభూతితో పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇంతకుముందు స్థానిక శ్రీ వెంకటేశ్వర టాకీస్‌లో ముఖ్యమంత్రి ప్రభృతులకు సన్మానం జరిగింది. శ్రీ కె. లక్ష్మీనారాయణ లతీధులను పుష్పమాలాలంకృతులను చేశారు. శ్రీ పి. కేశవరావు సభకు అధ్యక్షత వహించారు.

ఇటీవల హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఆధిభట్ల నారాయణదాసు శతజయంత్యుత్సవ సభలో ప్రసంగిస్తున్న ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య. శ్రీయుతులు నిడదవోలు వెంకటరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, బోయి భీమన్న గారలను కూడా చిత్రంలో చూడవచ్చు

చతుర్థ ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధి

600 కోట్ల పెట్టుబడితో సంకల్పించినట్టు: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

రాజమండ్రి సహకార నూలు మిల్లుకు శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) రాజమండ్రి, సెప్టెంబర్ 7—

చతుర్థ ప్రణాళికా కాలంలో ప్రభుత్వ, ప్రయివేట్, సహకార రంగాలలోని వివిధ పారిశ్రామిక సంస్థలకు మొత్తం 600 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలని సంకల్పించినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

నేటి ఉదయం ఇక్కడ రాజమండ్రి సహకార నూలుమిల్లుకు శంకుస్థాపన జరిగిన సందర్భంలో ఏర్పాటయిన సభకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మిల్లుకు శంకుస్థాపన చేశారు. మిల్లు అధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు ఎం. ఎస్, లక్ష్మీనరసయ్య, తోట రామస్వామి (మంత్రులు), ప్రగడ కోటయ్యగారలు కూడా ప్రసంగించారు.

స్వాగతోపన్యాసం

అంతకుముందు మిల్లు అధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావు స్వాగతం చెబుతూ, లైసెన్సుల విషయంలో సహకార నూలుమిల్లులకు ప్రత్యేక సదుపాయాలుండాలన్నారు. పొరుగురాష్ట్రం మద్రాసులో ఇలాటి మిల్లులకు చేస్తున్న విధంగా మన ప్రభుత్వంకూడా ఇలోధిక సహాయం చేయాలని అభ్యర్థించారు.

ఇకముందు నెలకొల్పతలపెట్టిన మిల్లులకు సన్నని నూలు ఉత్పత్తి చేయడం మంచిదని, అందుకు కావలసిన విదేశపు ప్రత్తిని ప్రభుత్వం సహకార మిల్లులకు విరివిగా సరఫరా చేయించాలని శ్రీ రమాకాంతారావు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర ప్రభుత్వం చేనేతవారు ఉపయోగించే నూలుమీద అమ్మకపు పన్ను తొలగించి పెద్ద ఉపకారం చేసిందని, అలాగే నూలుకు ఉపయోగించే ప్రత్తి మీదకూడా తొలగించి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శి కావాలని కోరారు.

నాల్గవ ప్రణాళికలో కనీసం పది కోట్ల రూపాయలు అదనపు ప్రణాళిక రూపొందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పరిశీలక సంఘం వారి నివేదికను సానుభూతితో పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇంతకుముందు స్థానిక శ్రీ వెంకటేశ్వర టాకీస్‌లో ముఖ్యమంత్రి ప్రభృతులకు సన్మానం జరిగింది. శ్రీ కె. లక్ష్మీనారాయణ లతీధులను పుష్పమాలాలంకృతులను చేశారు. శ్రీ పి. కేశవరావు సభకు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ ఈనాముల రద్దుబిల్లు: రాష్ట్రపతి ఆమోదముద్ర

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7—1964 వ సంవత్సరం హైదరాబాద్ ఈనాముల రద్దు (మైసూర్ సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

1955 వ సంవత్సర హైదరాబాద్ ఈనాముల రద్దు బిల్లులోని 15 (2) వ సెక్షన్‌ను ఈ బిల్లు సవరిస్తుంది.

నష్ట పరిహారంగా యిచ్చిన బాండు మొత్తాన్ని దానిపై వచ్చే వడ్డీతో 10 సమాన వాయిదాలపై చెల్లించడానికి వీలుగా ఈ బిల్లు అవకాశాన్ని కల్పిస్తుంది.

హైదరాబాద్, సెప్టెంబర్ 7 — మెదక్ జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సమావేశం సెప్టెంబర్ 10 వ తేదీన సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లో గాంధీ భవన్‌లో జరుగుతుంది.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు పోటీ చేయడానికి కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకొంటారు.

ధరలు

విజయవాడ, సెప్టెంబర్ 7 —

ధాన్యం ధరలు

75 కిలోగ్రా

నెంబర్లు	35-20
అక్కుక్కు	32-25

బియ్యం ధరలు

100 కిలో గ్రా

నెంబర్లు	69-00
అక్కుక్కు	64-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	190-00
పాతవి	230-00
రాజమండ్రిలో కొత్తవి	170-00
పాతవి	200-00
అమలాపురంలో కొత్తవి	170-00
పాతవి	205-00
పాలకొల్లులో కొత్తవి	180-00
పాతవి	210-00

బులియన్ మార్కెట్

వెండి 1 కిలో గ్రా	249-00
10 గ్రా	2-60

శంకర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

తాను ప్రకటించి తాను ఆరోపణలు చేసినందుకు తనను ప్రభుత్వం అరెస్టు చేసుకొన వచ్చునని కూడా పాదర్ వడక్కన్ సవాలు చేస్తే, అయనకు వ్యతిరేకంగా శంకర్ ప్రభుత్వం చివరకు చిటికిన వ్రేలును కూడ కదపలేక పోయిందని. అంటే పాదర్ వడక్కన్‌పై ఎట్టి చర్యను తీసుకొనలేని స్థితిలో ప్రభుత్వం వున్నదంటే తనపై వచ్చిన అరోపణలు వాస్తవమేనని కుంజు వివరించారు.

అయనింకా ఇలా చెప్పారు:

"శ్రీ శంకర్ ప్రభుత్వంలో అవినీతి లేదని చెప్పడానికి ఎంతమాత్రం వీలులేదు. అమ్మకం పన్ను వసూలు విషయంలో తిరువేంద్రానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారి నుంచి కొమ్మిది లక్షల రూపాయల అమ్మకం పన్ను వసూలు చేయడానికి ప్రభుత్వం పక్షపాత బుద్ధితో ప్రత్యేక సౌకర్యాలు కలిగించింది.

"ఈ మొత్తం పన్నును నెలకు 75 వేల చొప్పున వసూలు చేయవలసిందని రెవిన్యూ బోర్డు నిపార్సు చేయగా నెలసరి వాయిదాను ప్రభుత్వం 25 వేలకు తగ్గించింది. ప్రభుత్వం ఈ చర్య తీసుకొనడానికి వెనుక జరిగిన తతంగం ఏమిటి?

"అవినీతి నిరోధక చర్యలను తీసుకున్న తర్వాత వాటికి సంబంధించిన హైకోర్టు హోం శాఖ వంపింది. కాని ఇప్పటి ముఖ్యమంత్రి హోం శాఖను తీసుకున్న తర్వాత ఆ ఫైల్సు అదృశ్యమైనవి.

"కొత్తగా ఎన్నికలు జరపాలి"

"న్యాయబద్ధమైన, సక్రమమైన ఎన్నికలు జరపే నిమిత్తం ఇప్పటి మంత్రివర్గాన్ని గద్దె నుంచి దింపడం అత్యవసరం. ప్రస్తుత ప్రభుత్వం గనుక అధికారంలో వుంటే ఎన్నికలు సక్రమంగా జరగవు.

"ఆహార సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించడంలోను, అక్రమ నిల్వదారులపైనా, అధిక లాభార్జనలపైనా తగు చర్యలు తీసుకొనడంలోను ప్రభుత్వం విఫలమైంది.

ఆహార ధాన్యాల వ్యాపారులపట్ల పక్షపాత వైఖరి

"ఒక ఆహారధాన్యాల వ్యాపారికి లైసెన్సు మంజూరు చేయడానికి ఆలెప్పి జిల్లా కలెక్టర్ నిరాకరించారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకుని కలెక్టర్ ఉత్తర్వును రద్దు చేసింది. ప్రభుత్వం పైన తీసుకున్న చర్య ఫలితంగా ఆలెప్పీజిల్లా కలెక్టర్ మరి 13మంది ధాన్యం వ్యాపారులపై తీసుకున్న చర్యలు కూడా వాటంతటవే రద్దు అయినవి."

శ్రీ కుంజు అవిశ్వాస తీర్మానాన్ని సభలో తనిఖీ చేశారు.

క్రీడాభిరామం:

మెర్దేకా ఫుట్‌బాల్ పోటీలు:

ఫైనల్స్‌లో ఇండియాపై బర్మా గెలుపు

కౌలాలంపూర్, సెప్టెంబర్ 7 — మెర్దేకా ఫుట్‌బాల్ ఫైనల్స్ పోటీలలో ఇండియాపై బర్మా జట్టు నిన్న విజయాన్ని సాధించింది.

ఆట ప్రథమార్ధంలో ఎవరికీ ఒక్క గోలు కూడా లభించలేదు. ద్వితీయార్థలో బర్మా ఒక గోలు చేసింది.

మరొక ఆటలో దక్షిణ కొరియాజట్టు 2-1 గోలులతో వియత్నాం జట్టును ఓడించింది.

హైదరాబాద్ క్రికెట్ పోటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 7—హైదరాబాద్ XI జట్టుకు, మద్రాసు XI జట్టుకు ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీ సందర్భంగా నిన్న జరిగిన ఆటలో మద్రాసు జట్టులోని సత్యేందర్‌సింగ్ అద్భుతంగా ఆడాడు.

సత్యేందర్‌సింగ్ తన బౌలింగ్‌లో 39 పరుగులకు అయిదు వికెట్లను నష్టపరిచాడు.

మద్రాసు జట్టులోని మరొక వికెట్‌కీపర్ 47 ఓవర్లలో 83 పరుగులకు 3 వికెట్లను నష్టపరిచాడు.

హైదరాబాద్ జట్టులో జయసింహ 109 పరుగులు చేశాడు.

స్కోరు వివరాలు:

హైదరాబాద్ XI: వెంకటేశ్ (రన్ ఔట్)-18; అహ్మద్ అలీ (రన్ ఔట్)-0; అబ్బాస్ అలీబేగ్-114; జయసింహ 109, హనీఫ్ అహ్మద్-1 మహేంద్రకుమార్-74 మజహర్ అలీబేగ్-18, ముస్తాఫ్-24, జైరామ్-0, గోవిందరాజ్ నాట్ ఔట్, కరీమ్ ఉల్‌హక్-0, ఎక్స్ట్రా పరుగులు-27, మొత్తం 384.

పాకిస్తాన్ పరాజయం

పెర్త్, సెప్టెంబర్ 7—పాకిస్తాన్ ఒలింపిక్ హాకీజట్టు నిన్న ఇక్కడ పశ్చిమ ఆస్ట్రేలియా జట్టుపై ఓడిపోయింది. ఆస్ట్రేలియా జట్టులో రాబ్ ఆండ్రూ ఆట ద్వితీయార్థం ప్రారంభమైన తొమ్మిదవ నిముషంలో ఒక గోలుచేసి తమ జట్టుకు విజయాన్ని సాధించాడు.

గెలుపొందడానికి పాకిస్తాన్‌కు పెక్కు అవకాశాలు లభించినా ఆస్ట్రేలియా మంచి డిఫెన్సు ఆడడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు.

గుంటూరులో బ్రిడ్జి పోటీలు

గుంటూరు, సెప్టెంబర్ 7—దక్షిణ మండలం కాంట్రాక్ట్ బ్రిడ్జి చాంపియన్‌షిప్ పోటీలు నిన్న ఇక్కడ ఎల్. వి. ఆర్. క్లబ్‌లో ప్రారంభమైనవి.

హైదరాబాద్‌నుంచి రెండు జట్టులు, బందరు, తెనాలి, గుంటూరులనుంచి ఒక్కొక్కజట్టు ఈ పోటీలో పాల్గొంటున్నవి.

జాతీయ సమైక్యతా వారోత్సవాలు

అక్టోబర్ 2 వ తేదీ నుంచి నిర్వహణ

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 7 — మహాత్మా గాంధి జన్మదినోత్సవమైన అక్టోబర్ 2 వ తేదీనుంచి దేశమంతటా జాతీయ సమైక్యతా ప్రచారోత్సవాలు జరుగుతాయి.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నట్టు అధికార పత్రికా ప్రకటనలో తెలియ జేయబడింది.

కాంతియుత మార్గాలద్వారా వివాదాల పరిష్కార విషయంలో తన విశ్వాసాన్ని వ్యక్తంచేస్తూ ప్రసిద్ధ భారతీయ సౌరుడు ఈవారంలో ప్రతిజ్ఞను స్వీకరిస్తాడు.

కాంగ్రెసుతో తమిళ నేషనల్ పార్టీ విలీనం

మద్రాసు, సెప్టెంబర్ 7 — ద్రవిడ మున్నేత్ర కజగం నుంచి చీలిపోయి ప్రత్యేక వర్గంగా ఏర్పడిన తమిళ నేషనల్ పార్టీ నిన్న కాంగ్రెసులో చేరింది.

మూడేళ్ళనాడు ఏర్పాటైన ఈ పార్టీ ప్రత్యేక సమావేశంలో సంస్థాపక నాయకుడు శ్రీ ఇ. వి. కె. సంపత్ కొత్త నిర్ణయాన్ని ప్రకటించారు.

ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ హాజరైనారు. తమిళ నేషనల్‌పార్టీ నిర్ణయంవల్ల శ్రీ కామరాజ్ హర్షం ప్రకటించారు.

ప్రతిపాదించినప్పుడు అసెంబ్లీ గ్యాలరీలన్నీ క్రిక్కిరిసిపోయినవి. కాంగ్రెసులోని ప్రతికూలవర్గానికి చెందిన 15 మంది శాసన సభ్యులు ఈ సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెసు ప్రతికూలవర్గం సభ్యులకు రక్షణ ఏర్పాట్లు

కాంగ్రెసు ప్రతికూలవర్గం సభ్యులకు ఇక్కడి ఎం. ఎల్. ఎ. ల హాస్టల్‌లో పోలీసులచే ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేయబడినవి.

ప్రతికూలవర్గం సభ్యులు తమకు రక్షణ ఏర్పాట్లు చేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేయగా ఆయన పై చర్య తీసుకున్నారు.

తమను బెదిరిస్తూ అనామకుడన్న ఉత్తరాలు వచ్చినవని ఈ సభ్యులు స్పీకర్‌కు తెలియజేశారు. నగర పోలీసు కమిషనర్ నిన్న సాయంత్రం ఎం. ఎల్. ఎ. హాస్టల్‌ను తనిఖీ చేశారు.

సహకార సంఘములు

EROTEX FABRICS

ఈరోటెక్స్ ఫాబ్రిక్స్

దుప్పట్లు, తువ్వాళ్లు

అలంకారవస్త్రములు,

దోవతులు, మల్లు

కోర్కా చొక్కాగుడ్డలు

వివరములకు

ఈరోడ్ చేనేత

సహకార సంఘములు LTD

ఈరోడ్ EROTEX

PARAMOUNT

మహానందిలో వున్న ప్రభుత్వ పశువుల ఫారంలో దాదాపు 45 పశువులు (ఒంగోలు ఆవులు, తరుపులు, దూడలు, పిట్టలు) 20-9-1964 వ తేదీ ఉదయం 10 గంటల నుండి బహిరంగముగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచినవారు 100 రూపాయలు ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. ఈ డబ్బు వేలం అయిన వెంటనే వాపసు ఇవ్వబడును.

కారణము తెలపకయే వేలము నిలుపుదల చేయుటకు గాని, సాగించు వేయుటకు గాని సూపరింటె